# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 147 | సోమవారం 26-05 -2025 | పేజీలు : 12 | వెల - 3


## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి గృహప్రవేశం



కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం శివరాంపురం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతనంగా నిర్మించిన ఇంటి గ ృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఇంటి గ ృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, చంద్రబాబు తనయుడు లోకేష్, లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణిలు పాల్గొన్నారు. అనంతరం టిడిపి శ్రేణులు, కుప్పం ప్రజలు భారీ సంఖ్యలో గ ృహప్రవేశానికి హాజరయ్యారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో కేటీఆర్ కీలక సమావేశం



- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ
- ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యేక సమావేశం
- కవిత లేఖ, వ్యాఖ్యలపై చర్చించినట్లు సమాచారం
- జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాలపైనా మంతనాలు
- ఈ నెల 28న కేటీఆర్ అమెరికా పర్యటన

## 'మన్ కీ బాత్' లో ' యోగాంధ్ర-2025' ప్రస్తావన...

### ప్రధాని మోదీకి థాంక్స్ చెప్పిన చంద్రబాబు



- ఇవాళ మన్ కీ బాత్ కార్యక్రమం
- ఏపీ 'యోగాంధ్ర-2025' గురించి మాట్లాడిన ప్రధాని మోదీ
- ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేసిన ఏపీ సీఎం చంద్రబాబు
- యోగాంధ్ర లక్ష్యసాధనకు ప్రజలంతా ఐక్యంగా ఉన్నారన్న ముఖ్యమంత్రి
- జూన్ 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల యోగా కార్యక్రమాలు
- అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ రావాలని మోదీకి ఆహ్వానం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఏపీకి చెందిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమాన్ని ప్రస్తావించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ప్రధాని మోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. 'యోగాంధ్ర-2025' లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ఐక్యంగా క ృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు ఈ యోగా శిబిరాలు కొనసాగుతాయని తెలిపారు. వంద పర్యాటక ప్రదేశాలతో పాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యోగాను ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో ఒక భాగంగా





## పారిశ్రామికాభివ ృద్ధి దిశగా..

**మూలపేట పోర్టు పరిసరాల్లో గ్రీన్అమ్మోనియా ఉత్పత్తి పరిశ్రమ**
**మూడు దశల్లో రూ.10వేల కోట్ల పెట్టుబడికి ఎంవోయూ**
**పలాసలోనూ ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు**





## గ్రీస్‌లో ఐటీ ఉద్యోగావకాశాలు నైపుణ్యాభివృద్ధి సంస్థ

రాష్ట్రంలోని యువతకు ఇతర దేశాల్లో ఉద్యోగాలు కల్పించే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఏపీ నైపుణ్యాభివ ృద్ధి సంస్థ ఈడీ మనోహర్ తెలిపారు. ఇందులో భాగంగా అనుభవం ఉన్న డాట్ నెట్, ఎంఎస్ ఎస్‌క్యూఎల్ డెవలపర్లను గ్రీస్‌లో ఉద్యోగాలకు ఎంపిక చేస్తున్నామన్నారు.





రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంపై సమీక్షలతోనే సరిపెడు తోందన్న విమర్శ లు వెల్లువెత్తు తున్నాయి. సీజన్లు వచ్చిపోతున్నా రైతులకు మాత్రం పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు దక్కడం లేదు. రైతుభరోసాతో పాటు వ్యవసాయ యాంత్రీకరణ పథకంపై స్పష్టత కరువైంది. సీఎం రేవంత్‌రెడ్డి వారం క్రితం మంత్రులు, అధికారులతో వ్యవసాయరంగంపై సమీక్ష నిర్వహించారు. ఈనెల 23 నుంచి

- రైతులకు దక్కని సంక్షేమం, అభివృద్ధి పథకాలు
- రైతు భరోసాపై స్పష్టత కరువు
- యాసంగిలో ఇచ్చిన పెట్టుబడి సాయం నామమాత్రమే
- వానాకాలం సీజన్ ముంచుకొస్తున్నా కలగని ఊరట



## నాయకా.. కదలాలిక!

- ఏళ్లగా ఒకే చోట తిష్ఠ
- పదేళ్లయినా సీటు వీడని వైనం
- కదిలేందుకు అనాసక్తత
- ఉద్యోగ సంఘాల్లో చేరిక
- పలు ఆఫీసుల్లో ఇదే పరిస్థితి
- ప్రభుత్వ ఉత్తర్వులతో షాక్
- బదిలీలకు ఐదు రోజులే గడువు

గవర్నమెంట్ ఐటీఐలో ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న ఓ ఉద్యోగి అదే ప్రాంగణంలో ఉన్న ఉపాధి కార్యాలయంలో పనిచేసి.. తిరిగి మళ్లీ ఐటీఐ కార్యాలయానికి బదిలీపై వచ్చారు. తాజాగా యూనియన్‌లో చేరి మరో నాలుగేళ్లు ఇక్కడే పనిచేసేందుకు స్కెచ్ వేశారు. ఇలా దాదాపు అన్ని విభాగాల్లోని నాయకులు ఈ పాత చింతకాయలాంటి జీవోను పట్టుకుని మరి కొన్నేళ్ల పాటు కార్యాలయంలో చక్రం తిప్పేందుకు ప్రయత్నిస్తున్నారు.. ఇటువంటి వారికి కూటమి ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. సాధారణ బదిలీల్లో సర్వీస్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్లకు మినహాయింపు ఇచ్చే ముందు సర్టిఫికెట్ల వాస్తవికత ధ్రువీకరించుకోవాలని ఆదేశించింది.ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియలో పారదర్శకత కొరవడుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని శాఖల్లో కుర్చీలను వదిలేందుకు ఇష్టపడని కొందరు ఉద్యోగులు 'పాత'దారులు వెతుక్కుంటున్నారు.ఎలాగైనా అదే శాఖలో మళ్లీ తిష‘వేయాలని ఎత్తుగడలు వేస్తున్నారు. ప్రభు త్వ తాజా ఉత్తర్వులను, జీవోలను పక్కన పెట్టి కాలం చెల్లిన పాత జీవోలను తెరపైకి తెస్తున్నా రు.

## చెన్నై చేరుకున్న పవన్ కల్యాణ్

- రేపు చెన్నైలో 'వన్ నేషన్... వన్ ఎలక్షన్' సెమినార్
- ముఖ్య అతిథిగా పాల్గొననున్న పవన్ కల్యాణ్
- ఎయిర్ పోర్టులో, హెూటల్ వద్ద పవన్ కు ఘనస్వాగతం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదివారం రాత్రి చెన్నై నగరానికి విచ్చేశారు. 'వన్ నేషన్... వన్ ఎలక్షన్' (ఒకే దేశం... ఒకే ఎన్నిక) అనే అంశంపై సోమవారం ఉదయం చెన్నైలో జరగనున్న ఒక కీలక సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. అంతకు ముందు, ఆదివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఆ సమావేశం ముగిసిన వెంటనే

# నాయకా..కదలాలిక!

ఏళ్ల తరబడి సీట్లకు అతుక్కుపోయి రాజకీ యం చేస్తున్న కొందరు..ఉద్యోగ సంఘాల నా యకులమనే పేరుతో బదిలీలకు బ్రేక్‌లు వేయించుకుంటున్నారనే విమర్శలున్నాయి.

**ఉద్యోగుల ప్రయత్నాలు..** ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఒకే స్టేషన్‌లో పనిచేసిన ప్రతి ఉద్యోగిని కచ్చితంగా బదిలీ చేయాలని సూచించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 20 వేల మంది ఉద్యోగులు ఉండగా వీరిలో 500 నుంచి 700 మంది బదిలీ కావొ చ్చని అంచనా. ఎందుకంటే గతేడాది సెప్టెంబరు లో సాధారణ బదిలీల ప్రక్రియ ముగిసింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత బదిలీల ఏళ్ల తరబడి పాతుకుపోయిన వారు కదలాల్సి ఉంటుంది. జిల్లాలోని అన్ని విభాగాల్లో దాదాపు ఐదేళ్లు దాటిన వారే కాదు.. 7-10 ఏళ్లకు పైగా ఒకే స్టేషన్లో తిష్టవేసి రాజకీయాలు చేస్తున్న వారూ ఉన్నారు. ము ఖ్యంగా ఉద్యోగ సంఘాల పేరుతో తమ బదిలీలను నిలుపుదల చేసుకుంటూ కొందరు వస్తున్నారు. సంఘాల్లో ఉండే నాయకులకు ఐదేళ్లతో పాటు మరో నాలుగేళు కలిపి సుమారు తొమ్మిదేళ్ల పాటు ఒకే స్టేషన్లో పనిచేసే అవకాశం ఉం ది. ప్రస్తుతం కొన్ని శాఖల్లోని ఉద్యోగులు కొందరు సంఘ నేత లుగా అవతారమెత్తి బదిలీ కా కుండా చూసుకుంటున్నారు. ఈ మేరకు కొందరు ఉద్యోగులు రెండు,మూడు నెలల కిందట డబ్బు లు కట్టి ఉద్యోగ సంఘాల్లో నాయకులుగా చేరిపోయారు. ఎగ్జిక్యూటివ్ పదవులు దక్కించుకున్నారు. తా ము యూనియన్లలో ఉన్నామని తమ కు బదిలీలు వర్తించబోవని తప్పించుకుంటున్నారు. ఒకే డిపార్ట్‌మెంట్‌లో ఉండే ప్రభుత్వ ఐటీఐ, టెక్నికల్ ఆర్‌జేడీ,జిల్లా ఉపాధి కార్యాలయాల్లోని పలువు రు ఉద్యోగులు సీట్లకు అతుక్కుపోయేందుకు అడ్డదారులు తొక్కుతున్నారు. 2012 నాటి సర్క్యులర్ మెమోను చూపించి బదిలీ నుంచి తప్పించుకునేందుకు ఉద్యోగ సంఘాల నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్టుగా తెలుస్తోంది.

**సీటు అందుకే..** చాలా మంది ఉద్యోగులు బదిలీ అయి వెళ్లడానికి అంగీకరించరు.. ఏదో రకంగా కుర్చీకి అతుక్కుపోవడానికే చూస్తారు.. ఎందుకంటే ఆ సీటుకు ఉన్న డిమాండ్ అటువంటిది.. బాగా ఆదాయవనరు ఉన్న సీటుకు అంతా ఇంతా డిమాండ్ కాదు.. రూ.లక్షలు పోసి ఆ సీటు సంపాదిస్తారు. అటువంటి సీటును కాపాడుకోవడానికి ఉద్యోగులు తీవ్ర ప్రయత్నాలు చేస్తారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఖజానా తదితర విభాగాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అదే జరు గుతోంది.. డిమాండ్ ఉన్న సీటును కాపాడు కోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం అటువంటి సీట్లపై జిల్లా ఉన్నతాధికారులు ద ృష్టి సారిస్తే అవినీతికి అడ్డుకట్ట వేసే అవకాశమూ ఉంటుంది..

**ఈ నెల 31 వరకు గడువు..** ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2025 మే 31 నాటికి ఒక స్టేషన్లో ఐదేళ్లు నిరంతరాయంగా పనిచేసిన ఉద్యోగులను బదిలీ చేయాలని సూచించింది. ఒక స్టేషన్లో (అంటే కా ర్యాలయం లేదా సంస్థ కాదు. వాస్తవంగా పనిచేసే ప్రదేశం(నగరం, పట్టణం, గ్రామం) ఐదేళ్లు పూర్తి చేసిన వారే కాకుండా ఇతర ఉద్యో గులు వ్యక్తిగత అభ్యర్థన మేరకు బదిలీకి అర్హులు. అటువంటి ఉద్యోగులందరికీ ప్రాధాన్యమివ్వాలి. ఇందులో ఆయా ఉద్యోగ సంఘాల్లో పనిచేసిన వారికి కొంత వెసులుబాటు ఉంది. వారు అద నంగా మరో నాలుగేళ్లు అంటే తొమ్మిదేళ్ల పాటు వారు ఒకే స్టేషన్లో పనిచేయవచ్చు. తొమ్మిదేళ్ల పూర్తయ్యాక కచ్చితంగా బదిలీ చేయాలి.

**సీఎస్ చెక్ పెట్టారిలా..** ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఎస్ఎస్ రావత్ విడుదల చేసిన సర్క్యులర్ మెమో ఇలాంటి నేతల ఆటలకు చెక్ పెట్టినట్టయ్యింది. గుర్తింపు పొం దిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్లకు వర్తింపజేసే సాధారణ బదిలీ మినహాయింపు సౌకర్యాన్ని గతంలో దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధిపతులు, కలెక్టర్లు, జిల్లా మెజిస్ట్రేట్ల అసోసియేషన్ల నుంచి నిరీ?త పత్రాలను పొందాలని ప్రభుత్వం సూచించింది. సాధారణ బదిలీల్లో సర్వీస్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్లకు మినహాయింపు ఇచ్చే ముందు సర్టిఫికెట్ల వాస్తవికతను పూర్తిగా ధ్రువీకరించుకోవాలని ఆదేశించింది. మినహాయింపు కోరుతున్న ఆఫీస్ బేరర్ పదవి, పదవీకాలం తదితర విషయాలు అసోసియేషన్ ఉపచట్టాల్లో కవర్ చేసి ఉన్నా యో లేదో పరిశీలించాలని,వారి పేరు అసోసియేషన్ ఓటర్ల జాబితాలో ఉందో లేదో తదితర అన్ని విషయాలను ధ్రువీకరించుకున్న తర్వాత మాత్రమే సాధారణ బదిలీల్లో మినహాయింపు వర్తింపజేయాలని సూచించారు. ఈ విషయంలో ఎటువంటి ఉల్లంఘనలు జరిగినా సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని విభాగాధిపతులు, కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశించింది.

# వ్యవసాయంపై సమీక్షలతోనే సరి!

రైతుభరోసా సొమ్ము రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ప్రకటించినా, ఇప్పటి వరకు ట్రెజరీల నుంచి నిధులు విడుదల కాలేదు. రైతుభరోసాను గత మార్చి నెలలోనే పూర్తిస్థాయిలో ఇస్తామని పలుమార్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా రైతులు ఎదురుచూస్తున్నారు. గత మా ర్చి నెలలో నాలుగు ఎకరాలలోపు రైతులకు మినహా ఆపైగా భూమి ఉన్న రైతులకు రైతుభరోసా అందలే దు. ఈ ఏడాది జనవరి 26న ప్రభుత్వం లాంఛనంగా, పైలెట్ ప్రాజెక్టుగా మండలానికో గ్రామం చొప్పున ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 73 గ్రామాలను ఎంపిక చేసి నూటికి నూరుశాతం ఆయా గ్రామాల్లో రైతుభరోసాను అమలు చేసింది. ఆ గ్రామాల్లో ఎంత భూమి ఉ న్నా రైతులకు పూర్తి స్థాయి భరోసా సొమ్మును విడుదలచేసింది. ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా నాలుగు ఎకరాల వరకు రైతులకు రైతుభరోసాను అమలు చేశారు.

**రైతుభరోసా ఎన్ని ఎకరాలకో?** రైతుభరోసా ఎన్ని ఎకరాల వరకు ఇస్తారనే దానిపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. సాగు చేస్తున్న భూమి మొత్తానికి రైతుభరోసా ఇస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించడంతో ప్రతీ రైతు రైతుభరోసా కోసం ఎదురుచూస్తున్నారు. ఆ తరువాత ప్రభుత్వం రైతుభరోసాపై ఉమ్మడి జిల్లాల స్థాయిలో సహకారసంఘాలకు చెంది న రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకుంది. ఎన్ని ఎకరాలకు రైతుభరోసా ఇవ్వాలనే దానిపై అభిప్రాయాలు సేకరించిన ప్రభుత్వం ఆ ఫైల్‌ను ఆటకెక్కించింది. అభిప్రాయాలను తీసుకున్న తరువాత అసెంబ్లీలో చర్చ పెట్టి అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించగా, తీరా అసెంబ్లీలో చర్చను సైతం పక్కన పెట్టింది. రైతుల నుంచి వ్యతిరేకత వస్తుండటంతో ప్రభుత్వం జనవరి 26న రైతుభరోసా ప్రక్రియ ప్రారంభించినా, పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో వ్యవసాయ సీజన్‌లో రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు.

**పెట్టుబడులకు వడ్డీ వ్యాపారులే దిక్కు**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 11లక్షల మందికి పైగా రైతులు ఉన్నారు. అందులో నల్లగొండ జిల్లాలో 5.50లక్షల మంది, సూర్యాపేట జిల్లాలో 3.50లక్షల మంది, యాదాద్రి జిల్లాలో 2.10లక్షల మందికిపైగా రైతులు ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో 21లక్షల ఎకరాల వరకు సాగుభూమి ఉంది. ప్రభుత్వం రైతుభరోసాను నాలుగు ఎకరాల వరకే ఇచ్చి మిగతా రైతులకు భరోసా కల్పించకపోవడంతో వారు పెట్టుబడుల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. యాసంగి వ్యవసాయ సీజన్ ముగిసి వానాకాలం సీజన్ సమీపించగా, ఇప్పటి వరకు ప్రభుత్వం అందరి రైతులకు పెట్టుబడిని అందించలేకపోయింది. గత ప్రభుత్వ హయాంలో ఎంత భూమి ఉన్నా ఎకరానికి రూ.5వేల చొప్పున రైతుబంధు కింద అందించే వారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఎకరానికి రూ.7500 చొప్పున ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించింది. అయితే ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల ద ృష్ట్యా ఎకరానికి రూ.6వేల చొప్పున ఏటా రూ.12వేలు నిర?యించి నాలుగు ఎకరాలు ఉన్న రైతులకు ఎకరానికి రూ.6వేల చొప్పున జమచేసింది. ప్రస్తుతం పంటల సాగుకు చేతిలో డబ్బు లేక రైతులు అప్పులు చేస్తున్నారు. ఎకరానికి రూ.25వేల చొప్పున పెట్టుబడి వస్తోంది. ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అధిక వడ్డీకి డబ్బు తెచ్చిన రైతులు అప్పుల ఊబిలో కూరుకపోతున్నారు. కాంగ్రెస్ అదనంగా ఎకరాకు రూ.2,500 మొత్తం రూ.7,500ఎకరానికి ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడంతో రైతులు ఆశపడగా, తీరా ప్రభుత్వం ఎకరానికి రూ.6వేలు ఇస్తూ నిర?యం చేయడంతో నిరుత్సానికి గురవుతున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతీ రైతుకు ఎంత భూమి ఉన్నా 11సార్లు రైతుబంధును అమలు చేసింది. అప్పట్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్రతీ సీజన్‌లో రూ.1,450కోట్లకు పైగా రైతుబంధు వచ్చేది. ప్రస్తుతం 11లక్షల మందికి పైగా రైతులకు గతంలో మాదిరిగా అమలు చేస్తే ఎకరాకు రూ.6వేల చొప్పున ఏటా రెండు సీజన్లలో ఎకరాకు రూ.12వేలు చెల్లిస్తే ప్రభుత్వంపై మరింత భారం పడే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో తక్కువ భూమికే రైతుభరోసా చెల్లించాలని ప్రభుత్వం నిర?యం తీసుకుంటుందా? లేద ంటే గతంలో చెప్పిన విధంగా సేద్యం చేస్తున్న భూమి అంతటికీ రైతుభరోసా కల్పిస్తారా? అనేది వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

**యాంత్రీకరణ నిధులు రూ.3.60కోట్లు ఫ్రీజింగ్**

ఈ ఏడాది మార్చి నెలలో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి దరఖాస్తులు తీసుకుంది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఏడేళ్లపాటు యాంత్రీకరణ పథకాన్ని నిలిపివేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది తరువాత యాంత్రీకరణపై ద ృష్టి సారించి దరఖాస్తులు తీసుకుంది. ప్రస్తుతం దరఖాస్తులతోనే సరిపెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం యాంత్రీకరణ పథకానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు రూ.3.60కోట్లు కేటాయించింది. యాదాద్రి జిల్లాకు 240 పరికరాలకు రూ.72లక్షలు, సూర్యాపేట జిల్లాకు 457 పరికరాలకు రూ.1కోటి, నల్లగొండ జిల్లాకు 820 యాంత్రీకరణ పథకాలకు రూ.1.88కోట్లను ప్రకటించారు. అయితే ఈ నిధులను ట్రెజరీకి విడుదల చేసి పరికరాలను కొనుగోలు చేయాల్సి ఉండగా, ట్రెజరీలోనే నిధులను ఫ్రీజింగ్ చేశారు. మళ్లీ ఈ ఏడాది కొత్తగా యాంత్రీకరణకు నిధులు కేటాయించి, గతంలో కేటాయించిన నిధులను విడుదల చేసే ఆలోచనలక్ష ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. దీంతో ఇప్పట్లో వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలయ్యే అవకాశాలు కన్పించడం లేదు.

**ప్రభుత్వ ఆదేశాలు రాగానే పథకాల అమలు తి: పి.శ్రవణ్‌కుమార్, జేడీఏ, నల్లగొండ**

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే రైతుభరోసాతో పాటు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలు చేస్తాం. రాష్ట్ర ప్రభుత్వం సమీక్షలు నిర్వహించిన అనంతరం అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. యాంత్రీకరణ పథకానికి దరఖాస్తులు కూడా తీసుకున్నాం. త్వరలోనే ఈ పథకాన్ని అమలు చేస్తాం. రైతుభరోసా ఇప్పటికే నాలుగు ఎకరాల వరకు రైతులకు పెట్టుబడి సాయం అందించాం.

# పారిశ్రామికాభివ ృద్ధి దిశగా..

రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివ ృద్ధి దిశగా అడుగులేస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో పారిశ్రామికాభివ ృద్ధి పడకేసింది. పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం లభించక.. ఎటువంటి రాయితీలు వర్తించక.. చాలా పరిశ్రమలు మూతపడ్డాయి. ఎంతోమంది కార్మికులు ఉపాధికి దూరమయ్యారు. ఈ నేపథ్యంలో ఇటు కార్మికులకు ఉపాధితోపాటు.. అటు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా ప్రస్తుత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. పరిశ్రమల ఏర్పాటుకు క ృషి చేస్తోంది. ఇందులో భాగంగా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు పరిసరాల్లో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి పరిశ్రమ ఏర్పాటు చేయనుంది. అలాగే పలాసలో ఎంఎస్‌ఎంఈ ఏర్పాటుకు ఇటీవల శంకుస్థాపన కూడా చేసింది. ఇక్కడ మరో పారిశ్రామికవాడ ఏర్పాటు కానుండడంతో వేలాది మందికి ఉపాధి దక్కనుందని సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

**మూలపేట పోర్టు పరిధిలో..** సంతబొమ్మాళి మండలంలోని మూలపేట గ్రీన్‌పోర్టు పనులు సాగుతున్నాయి. ఈ పోర్టును పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. పోర్టు పరిసరాల్లో మరికొన్ని పరిశ్రమలు ఏర్పాటుకు కొన్ని సంస్థలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే కొన్ని సంస్థల ప్రతినిధులు మేఘవరం, మరువాడ పరిధిలో ఉన్న భూములను పరిశీలించారు. మండలంలోని ఈస్ట్‌కోస్టు థర్మల్ పవర్‌ప్లాంట్ నిర్మాణం నిలిచిపోవడంతో అక్కడ ఉన్న 3300 ఎకరాలతోపాటు తంపర భూములు, ఉప్పు భూములు పదివేల ఎకరాలు సేకరించి పరిశ్రమల కోసం భూ బ్యాంక్ ఏర్పాటు చేయనున్నారు. దీనికోసం పలుమార్లు అధికారులతో కేంద్ర, రాష్ట్ర మంత్రులు సమీక్షించారు. పోర్టు నిర్మాణంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఇందులో భాగంగా రూ.10వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ ఏర్పాటు కానుంది. నెదర్లాండ్‌లో నిర్వహించిన హైడ్రోజన్ సమిట్-2025లో ఇటీవల ఇందుకు సంబంధించి భారత్‌కు చెందిన జునో జౌలె గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, జర్మనీ ఎనర్జీ ట్రేడింగ్ కంపెనీ అనుబంధ సంస్థ సెలెక్ట్ న్యూ ఎనర్జీస్ జీఎంబీహెచ్ సంస్థలు ఎంవోయూ కుదుర్చుకున్నాయి. ఏటా మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా తయారు చేసేలా ప్లాంట్ ఏర్పాటు చేయాలని సంస్థలు నిర?యించాయి. దీని ద్వారా ఇక్కడ ఎలక్ట్రోలిసిస్ ద్వారా 180వేల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ కూడా ఉత్పత్తి కానుంది. ఈ ప్రాజెక్టును మూడు దశల్లో అభివ ృద్ధి చేయనున్నారు. ఇందుకోసం రూ.10వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు. సముద్ర నీటిని మంచినీటిగా మార్చే ప్లాంట్‌నూ ఇందులోనే ఏర్పాటు చేయనున్నారు. ఈ ఎంఓయూపై జేజే గ్రీన్ ఎనర్జీ సంస్ద సీఈవో రాయపాటి నాగశరత్, సెలెక్ట్ న్యూ ఎనర్జీస్ జీఎంబీహెచ్ ఎండీ ఫెలిక్స్‌డేంజర్ సంతకాలు చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి.

**పలాసలో మరో పారిశ్రామికవాడ** రాష్ట్రవ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు(ఎంఎస్‌ఎంఈ) పారిశ్రామిక పార్కుల అభివ ృద్ధి పథకంలో భాగంగా పలాస మండలం రామక ృష్ఠ?పురం రెవిన్యూ పరిధిలో 60.84 ఎకరాల్లో స్థలాలు కేటాయించారు. దీనికి ఈ నెల 8న ఎమ్మెల్యే గౌతు శిరీష శంకుస్థాపన చేసిన విషయం విధితమే. కొత్త పారిశ్రామిక పార్కుతో పలాస నియోజకవర్గంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమలు స్థాపించుకోవడానికి మార్గం సుగమమైంది. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాకముందే పలాసలో మరో పారిశ్రామికవాడ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఇప్పటికే పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీ సమీపంలో ఇంగిలిగాం వద్ద పారిశ్రామికవాడ ఏర్పాటైన విషయం విధితమే. అనేకమంది జీడి, జీడి ఆయిల్ వ్యాపారాలు కొనసాగిస్తూ వందలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నారు. కొత్త పారిశ్రామికవాడలో కూడా రూ.96కోట్ల ప్రతిపాదిత పెట్టుబడులతో 76 పరిశ్రమలు స్థాపించడానికి వీలుగా ప్లాట్లు కేటాయించారు. 1500 మందికి ప్రత్యక్షంగా, 500 మంది కార్మికులకు పరోక్షంగా ఉపాధి కల్పించడానికి ఇక్కడ పారిశ్రామికవాడను తీర్చిదిద్దనున్నారు. పరిశ్రమలు స్థాపించుకునేవారికి సింగిల్‌విండో ద్వారా అనుమతులతోపాటు బ్యాంకు రుణాలు ఇవ్వాలని నిర్దేశించారు. ప్లాస్టిక్ రీ సైక్లింగ్, ఇంజనీరింగ్ యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్, డ్రైవాష్ యూనిట్లు, ప్లాస్టిక్ ప్రొడక్ట్స్, పేపర్ ప్రొడక్ట్స్, ప్యాకింగ్ యూనిట్లతోపాటు జీడి పరిశ్రమలు ఏర్పాటవుతాయి. చిన్నపెట్టుబడిదారులకు ఈ పార్కులు ఎంతో వినియోగపడతాయి. పలాస జాతీయరహదారికి ఆనుకొని రామక ృషా?పురానికి కిలోమీటరు దూరంలో ఈ పార్కును రూపొందించారు. పర్యావరణానికి హాని లేకుండా ఇక్కడ నెలకొల్పడం మరోవిశేషం. గత వైసీపీ ప్రభుత్వం పారిశ్రామికవాడకు రూపకల్పన చేసినా, 50 ఎకరాలు మాత్రమే మంజూరు చేసింది. కూటమి ప్రభుత్వం 60 ఎకరాల్లో రూపకల్పన చేసేలా ఎమ్మెల్యే గౌతు శిరీష క ృషి చేశారు.

## చెన్నై చేరుకున్న పవన్ కల్యాణ్

ఆయన నేరుగా చెన్నైకి బయలుదేరి వెళ్లారు. చెన్నై విమానాశ్రయంలో పవన్ కల్యాణ్ కు ఆత్మీయ స్వాగతం లభించింది. తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీమతి తమిళిసై సౌందరరాజన్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వీరితో పాటు తమిళనాడుకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, పర్యావరణవేత్త కె.ఎస్. రాధాక ృష?న్, తమిళనాడు బీజేపీ నాయకులు ఎం. చక్రవర్తి, అర్జున మూర్తి, అమర్ ప్రసాద్ రెడ్డి తదితరులు కూడా విమానాశ్రయానికి వచ్చి పవన్ కల్యాణ్ కు ఘనంగా స్వాగతం తెలియజేశారు. పవన్ రాక వార్త తెలుసుకున్న జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో చెన్నై విమానాశ్రయానికి చేరుకున్నారు. పార్టీ జెండాలను ప్రదర్శిస్తూ, జయజయధ్వానాలు చేస్తూ తమ నేతకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం, పవన్ కల్యాణ్ హోటల్ వద్దకు చేరుకోగా, అక్కడ కూడా ఆయనకు స్వాగత ఏర్పాట్లు కొనసాగాయి. బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్, పలువురు ఇతర బీజేపీ నాయకులు హోటల్ వద్ద పవన్ కల్యాణ్ కు స్వాగతం పలికారు. సోమవారం జరగనున్న సెమినార్‌లో 'ఒకే దేశం... ఒకే ఎన్నిక' విధానంపై పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను వెల్లడించనున్నారు.

## 'మన్ కీ బాత్' లో 'యోగాంధ్ర-2025' ప్రస్తావన...

మార్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవమైన జూన్ 21న విశాఖపట్నంలో జరగనున్న వేడుకలకు హాజరు కావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ పోస్టు చేశారు. యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, విశాఖలో ప్రధాని మోదీకి స్వాగతం పలకడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో కేటీఆర్ కీలక సమావేశం


బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన కేటీఆర్, ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు, రాబోయే కార్యక్రమాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవల ఎమ్మెల్సీ కవిత, తన తండ్రి కేసీఆర్‌కు రాసిన అంతర్గత లేఖ బయటకు రావడం, ఆ తర్వాత ఆమె మీడియా సమావేశంలో "కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి" అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లోనూ, రాజకీయంగానూ తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ లేఖ, కవిత వ్యాఖ్యలు, తదనంతర పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ ను కేటీఆర్ కలవడం ప్రాధాన్యంత సంతరించుకుంది. పార్టీలోని ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ కార్యాచరణపై వీరిద్దరూ సమీక్షించుకున్నట్లు సమాచారం. మరోవైపు, జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పార్టీ ఆధ్వర్యంలో ఏ విధంగా నిర్వహించాలనే దానిపై కూడా వీరి మధ్య చర్చలు జరిగాయని తెలుస్తోంది. కాగా, కేటీఆర్ ఈ నెల 28వ తేదీన అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. జూన్ 1న అక్కడ నిర్వహించే ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ నేపథ్యంలో, అమెరికా పర్యటనకు ముందే రాష్ట్ర ఆవిరావే దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన పార్టీ కార్యక్రమాలపై ఒక స్పష్టమైన కార్యాచరణను రూపొందించేందుకే కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఏపీలో భారీ వర్షాలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఎండలతో పాటు వేడిగాడ్పులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమయంలో వాతావరణ శాఖ పండుగలాంటి వార్త తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఏపీలో 3 రోజుల పాటు భారీ వర్షాలు (%ఎమ్ఘజఎ ఘఱఅం%) కురవనున్నాయి. తీరం వెంట గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయనున్నాయి. పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే ఏపీలో నైరుతి రుతుపవనాలు సోమవారం ప్రవేశించనున్నాయి. మరో 24 గంటల్లో రాయలసీమను రుతుపవనాలు చేరుకోనున్నాయి. ఏపీలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో ఏపీలోకి ప్రవేశించే రుతుపవనాలు ఈ సారి త్వరగా రాష్ట్రానికి రానున్నాయి. సాధారణంగా రుతుపవనాలు జూన్ 1వ తేదీ నాటికి కేరళ తీరాన్ని చేరుకుంటాయి. కానీ ఈ సారి మే 24నే రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. ఈ రుతుపవనాలు కేరళ, తమిళనాడు, కరా?టక, మిజోరాం, తదితర రాష్ట్రాలను తాకి ఆంధ్రప్రదేశ్ వైపు కదలనున్నాయి. రుతుపవనాల రాకతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం కానున్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఏపీపీఎస్సీ అక్రమాల కేసు.. విచారణ వేగవంతం




ఏపీపీఎస్సీ అక్రమాల కేసులో ఏ1 ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు, ఏ2 మధుసూదన్‌లను అధికారులు విచారణ చేస్తున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వీరిద్దరిని పోలీసులు విచారించారు. దీంతో ఆ ఇద్దరికీ తొలిరోజు కస్టడీ పూర్తి అయింది. ఇవాళ రాత్రికి కూడా సూర్యారావుపేట పోలీస్ స్టేషనులోనే నిందితులు పీఎస్సార్, మధు ఉండనున్నారు. పీఎస్సార్‌పై పోలీసులు ప్రశ్నల వర్షం కురిపించారు. సుమారు 30కు పైగా ప్రశ్నలను పోలీసులు వీరిద్దరిని అడిగారు. గ్రూప్1 మెయిన్ పరీక్ష మూల్యాంకనం శాస్త్రీయ పద్ధతిలో చేయకుండా చేసినట్లుగా ఎందుకు చెప్పారని ప్రశ్నించారు. సైన్ మీడియా సంస్థకు ఏ విధంగా కాంట్రాక్టు కట్టబెట్టారని అడిగారు. ఆ సంస్థకు నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్ ఇచ్చే అవకాశం లేకపోయినా ఎందుకు కాంట్రాక్ట్ ఇచ్చారని నిలదీశారు. ఆ సంస్థ డైరెక్టర్ ఏ2 మధుసూదన్ పాత్ర ఇందులో ఏంటని ప్రశ్నించారు. మధుసూదన్‌కి మీకు పరిచయం ఏంటి.. ఎప్పుడు ఎలా కలిశారని ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులను నిలదీశారు. రూ. 1.14 కోట్లు సైన్ మీడియా సంస్థకు చెల్లించగా 60 లక్షలు ఎలా మిగిలాయని.. ఆ డబ్బు ఏం చేశారని పీఎస్సార్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. మధుసూదన్‌ను కూడా పోలీసులు పలు ప్రశ్నలు అడిగారు. మూల్యాంకనం సందరరేగా డబ్బులు లెక్కించినట్లుగా చెబుతున్న వారిలో 25 మంది వివరాలు లేవని చెప్పారు. వారు ఎవరు, వారికి ఏ ప్రాతిపదికన చెల్లింపులు చేశారని ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం లేని వారిని కూడా ఎందుకు హాయ్‌ల్యాండ్‌లోకి మూల్యాంకనం సమయంలో అనుమతి ఇచ్చారని అడిగారు. పీఎస్సార్‌కు మీకు ఉన్న సంబంధాలు ఏంటని మధుసూదన్‌ను పోలీసులు ప్రశ్నించారు.

# సుధానారాయణమూర్తి ఔదార్యం

మంత్రాలయం మే25 (పల్లె వెలుగు ప్రతినిధి) అది బెంగళూరుకు వెళ్తున్న రైలు. రద్దీగాఉంది. సెకండ్ క్లాస్ బోగీలో టీసీ చెక్ చేస్తుండగా ఓపదమూడేళ్ళ అమ్మాయి పట్టుబడింది. ఆపిల్లను ఆనాల్సిన నాలుగు మాటలూ అని మరికాసేపట్లో వచ్చే స్టేషన్లో దిగిపొమ్మని కటువుగా చెప్పాడు టీసీ. ఆమాటలకు బిక్కమొహం వేసుకుందా అమ్మాయి ఇంతలో అదే బోగీలో ప్రయాణిస్తున్న సుధామూర్తి (ఇనోసీస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తిగారి భార్య) ఈ సన్నివేశాన్ని చూశారు. ఆమె టీసీతో అంతా చూస్తూనే ఉన్నానండి. ఉన్నట్టుండి ఇలా మధ్యలో ఆ అమ్మాయిని దిగిపొమ్మంటే ఎలా చెప్పండి. ఈ రైలు ఎక్కడి వరకూ వెళ్తుందో అక్కడి దాకా ఈపిల్లకు టిక్కెట్ ఇవ్వండి. జరిమానాతోపాటు డబ్బు నేనిస్తాను అన్నారు. వద్దండి ఇలాంటి వాళ్ళకు సాయం చేయకండి. ఇలా మీరు చేశారని తెలిస్తే మరొకరిలా టిక్కెట్ లేకుండాఎక్కుతారండి. ఇలాంటి వాళ్ళపట్ల జాలి దయా వంటివి చూపకూడదు అని టీసీ గట్టిగాఅంటున్నాడు. అయినా ఆమె అవన్నీపట్టించు కోకుండా అమ్మాయికి టిక్కెట్ తీసిచ్చారు. ఆతర్వాత సుధామూర్తి ఆపాపను చేరదీసి ఆడిగారు ఎక్కడి నుంచి వస్తున్నావని. ఎవరూ ఏమిటి అనే వివరాలు అడిగారు. ఆ అమ్మాయి చెప్పడం మొదలు పెట్టింది. ఆ అమ్మాయి ఇంట్లోంచి పారిపోయి వచ్చింది. ఆమె తండ్రి తన తల్లి చనిపోవడంతో మరో పెళ్ళి చేసుకున్నాడు. ఆయన కొన్ని రోజుల క్రితం చనిపోయాడు. తండ్రి ఉన్నంత కాలం సవతి తల్లి ఈ అమ్మాయిని బాగానే చూసుకుంది. తండ్రి పోయిన తర్వాత ఆ సవతితల్లి నానా మాటలు అనడం, కొట్టడం చేస్తోంది. దాంతో ఆ నరక యాతన భరించలేక ఆ అమ్మాయి పారిపోయి ఈరైలెక్కింది. లక్ష్యంలేని దారీతెన్నూ తెలియని జీవన ప్రయాణం ఆమెది.సుధామూర్తి ఆమె చెప్పిందంతా విన్నది. బెంగుళూరూ స్టేషన్లో రైలు ఆగింది. ప్రయాణికులు దిగిపోతున్నారు. సుధామూర్తి కూడా దిగిపోయారు. ఆమె కోసం కారు ఆగిఉంది. ఆకారులో ఎక్కబోతున్న సుధామూర్తి కళ్ళు ఆఅమ్మాయి కోసం చూశాయి. ఆ అమ్మాయి అక్కడే ఓమూల నిల్చునుంది. ఆమె దగ్గర ఏమీ లేదు. కట్టుబట్టలతో వచ్చిన పిల్ల. సుధామూర్తి దగ్గరకెళ్ళి ఆపాపను చేయిపట్టుకుని తనతో కారులో ఎక్కించు కున్నారు. దార్లో తన మిత్రుడు నడుపుతున్న అనాథా ఆశ్రమానికి కారును మళ్ళించింది. అక్కడ మిత్రుడితో అమ్మాయి విషయం చెప్పారు సుధామూర్తి. ఆతర్వాత ఆమె మిత్రుడికి థాంక్స్ చెప్పి ఇంటికి వెళ్ళిపోయారు. ఆమిత్రుడు ఆఅమ్మాయిని తన ఇంటిలో చేర్చుకున్నాడు. అమ్మాయిని చదివించారు. ఆమెకు ఓపెద్ద సంస్థలో ఉద్యోగం వస్తుంది. కంపెనీ వాళ్ళే ఆఅమ్మాయిని అమెరికా పంపించారు. ఈ కాలమంతా గిర్రున తిరిగింది. అమెరికాలో ఉన్న కన్నడం వాళ్ళు ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సుధామూర్తిని ముఖ్య అతిథిగా ఆమెను ఆహ్వానించారు. ఆమె ఆకార్యక్రమం కోసం అమెరికా వెళ్ళారు. అక్కడఒకఅమ్మాయి దగ్గరుండి సుధామూర్తికి అవసరమైన ఏర్పాట్లన్నీ చూసారు. అంతేకాదు ఆఖరి రోజు సుధామూర్తి లాడ్జింగుకి కట్టాల్సిన బిల్లుకోసం కౌంటర్ కి వెళ్ళారు. అయితే కౌంటర్లోని వారు వద్దండి. మీబిళ్ళంతా ఓఅమ్మాయి కట్టేశారండి. అన్నారు. ఎవరా అమ్మాయి చెప్పగలరా? అని సుధామూర్తి అడగ్గా ఓరెండు మూడు అడుగులు వెనకున్న అమ్మాయిని చూపించారు. మీరెందుకమ్మా నా ఖర్చుకి డబ్బు ఇచ్చారు అని అడగ్గా ఆ అమ్మాయి ఒక్కసారి రైల్లో టిక్కెట్ లేకుండా ప్రయాణం చేస్తూ టీసీకి దొరికిపోయిన దగ్గర్నించి ఇప్పుడు బిల్లు



పేచెయ్యడం దాకా తన జీవితంలో జరిగిన సంఘటనలను చెప్తూ ఆ అమ్మాయి తానేనంది. మీకు నేను జీవితాంతం రుణపడి ఉంటాను. కనీసం నాకు ఈ ఒక్క చిన్న అవకాశమైనా కలిగింది. మీబిల్లు నేను చెల్లించడం చాలా చిన్నది. నావల్ల అయిందితే అంటూ ఆ అమ్మాయి సుధామూర్తి కాళ్ళకు దణ?ం పెడుతుంది. ఆ అమ్మాయిని చూసి సుధానారాయణమూర్తి ఆశ్చర్యపోయారు. ఆమెను గట్టిగా హత్తుకున్నారు.ఇద్దరి కళ్ళల్లోనూ అప్రమేయంగా కన్నీళ్ళు కారాయి అందుకే సహాయం చెయ్యాలి. ఒకవేళ వారు మోసం చేస్తే వాళ్ళు ఏనాటికైనా ఖర్మను అనుభవిస్తారు. నిజంగా వారి అవసరత నిజమైతే ఒక జీవితమే మన వల్ల ఆనందిస్తుంది ఆ ఆమ్మాయి.

# మకరతోరణం విశిష్టత



మంత్రాలయం మే25 పల్లె వెలుగు (ప్రతినిధి) ఆలయాల్లో దేవతా విగ్రహాల వెనుక దీనిని చూస్తుంటాము. దీనిని మకరతోరణమని పిలుస్తుంటారు. స్కంధ పురాణంలోని ఒక కథ ప్రకారం, కీర్తిముఖుడనే రాక్షసుడు తన తపస్సుతో బ్రహ్మను మెప్పించి అనేక వరాలు పొంది సమస్త భువనాలు గెలుచుకొంటాడు. అదే పొగరుతో జగన్మాతయిన పార్వతిని పొందాలనందు కోవాలకున్నాడు అనేది ఒక కథ. ఇంకో కథ ప్రకారం వరగర్వంతో త్రిమూర్తులను తూలనాడుతాడు. దీనికి కోపించిన శివుడు భయంకరమైన అగ్నిని స ృష్టించి, కీర్తిముఖుడి పైకి వదలగా, మరణం లేదని వరమున్నా ఆ అగ్ని తనను కాల్చివేస్తుందనే భయంతో ముల్లోకాలు పరుగులు తీసి చివరకు శివుడినే శరణు వేడుతాడు. శివుడు ఆ అగ్నిని ఉపసంహరించి తన మూడో కన్నుగా స్వీకరిస్తాడు. తదుపరి కీర్తిముఖుడు తనకు బాగా ఆకలిగా ఉందనీ, ఏదైనా ఆహారం చూపమని కోరగా, శివుడు అతనికి అతనినే తినమని చెబుతాడు.మొసలి రూపం ధరించిన కీర్తిముఖుడు ముందుగా తోక భాగంతో మొదలు పెట్టి కంఠం వరకూ తిని కేవలం తలతో మిగిలి, తన ఆకలి ఇంకా తీరలేదని శివునికి తెలియ చేస్తాడు. శివుడు కీర్తిముఖుడిని దేవాలయాలలోని దేవతా మూర్తుల వెనుక భాగంలో తోరణానికి మధ్యలో నిలిచి భగవద్దర్శనానికి వచ్చే భక్తులలోని అహంకారాన్ని, వికారాలను దురాశలని తిని పూజనీయుడివి కమ్మని వరమిస్తాడు.

# విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ.



బేతంచెర్ల మే 25 ( పల్లె వెలుగు ) బేతంచెర్ల పట్టణంలోగల బేతంచర్ల శాఖా గ్రంథాలయంలో సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రాం లో భాగంలో ఆదివారం నాడు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ చెప్పించడం, విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం మరియు గేమ్స్, అడిపించడం జరిగింది ఇందులో 18 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థులకు మజ్జిగ పంచడం జరిగిందని గ్రంథాలయ అధికారి ఈ. మధు శేఖర్ తెలిపారు.

# త్రిమతాలు వాటి విశిష్టతలు



మంత్రాలయం మే25 (పల్లె వెలుగు ప్రతినిధి) హిందూమతంలో దక్షిణ భారతదేశంలో భగవంతుని గురించి మూడు ముఖ్యమైన సిద్ధాంతాలు ప్రతిపాదించ బడ్డాయి. వాటిని త్రిమతాలు అంటారు. ఆయా మతాలను ప్రతిపాదించిన ఆచార్యులను త్రిమతాచార్యులు అంటారు. అద్వైతం లేదా స్మార్తం విశిష్టాద్వైతం లేదా వైష?వంద్వైతం లేదా మధ్వం

అద్వైతము, విశిష్టాద్వైతము, ద్వైతము అనే పదాలను సిద్ధాంతాలకూ స్మార్తం, వైష?వం, మధ్వం అనే పదాలను ఆచారాలకూ ఎక్కువగా వాడుతారు. మూడు సిద్ధాంతాలకు మౌలిక కారణాలు వేదముల ఉత్తర భాగము ఆధారముగా వెలువడినది ఉత్తరమీమాంసా దర్శనము. దీనినే వేదాంత దర్శనమనీ, బ్రహ్మసూత్రములనీ అంటారు. ఇది వేదముల చివరి భాగమైన ఉపనిషత్తుల నుండి ఉదవించినది. ఈదర్శనము జీవాత్మకు, పరమాత్మకు గల సంబంధంను ప్రతిపాదించును వ్యాస మహర్షి రచించిన బ్రహ్మసూత్రములను వేర్వేరు భాష్యకారులు వ్యాఖ్యానించిన విధముపై వేర్వేరు శాఖా భేదములు ఏర్పడినవి. ఆవిధంగా అద్వైతము, విశిష్టాద్వైతము, ద్వైతము అనే మూడు ప్రముఖమైన సిద్ధాంతములు ఏర్పడినవి. మూడు ఆరాధనా మార్గాలకూ ప్రబలమైన సాహిత్యమూ, సంప్రదాయం ఉన్నాయి. వాటికి అంకితమైన భక్తజనం కూడా అశేషంగా ఉన్నారు. ఇక్కడ గుర్తించవలసిన విషయమేమంటే మూడు సిద్ధాంతాలూ వేదాలనూ, ఉపనిషత్తులనూ, బ్రహ్మసూత్రాలనూ ప్రమాణంగా అంగీకరిస్తాయి. ముగ్గురు సిద్ధాంతకర్తలూ అసాధారణ పండితులు. తమ భాష్యాల తోనూ, వాదాల తోనూ సమకాలీన పండితులను మెప్పించి, ప్రతివాదులను ఓడించి తమ సిద్ధాంతములకు గుర్తింపు, మన్నన సాధించారు. వారికి రాజులనుంచి లభించిన ఆదరణ అంతంతమాత్రమే. కనుక ఈమూడు సిద్ధాంతాల ఆవిరావేమూ హిందూ మతంలో సత్యశోధనకూ, పాండిత్యానికీ ఉన్నగుర్తింపుగా అంగీకరించవలసి ఉంది. మూడు తత్వములకూ ఉన్నతమైన గురు పరంపర, సుసంపన్నమైన సాహితీ సంప్రదాయము, ద ృఢమైన ఆచారములు ఉన్నాయి.

**అద్వైతం:** ఇదిఆదిశంకరులుగా ప్రసిద్ధులైన శంకర భగవత్పాదులు ప్రతిపాదించిన సిద్ధాంతం మూడింటిలోను మొదటిది. హిందూమతముపై అత్యంత ప్రభావము కలిగిన ఆలోచనా మార్గములలో ఇది ఒకటి. బ్రహ్మమొకటే సత్యము. మిగిలినదంతా మిథ్య. జీవాత్మకు, పరమాత్మకు (బ్రహ్మమునకు) భేదము లేదు. అలాగే అందరి లోని ఆత్మ బ్రహ్మమాయమే. మాయవలన అజానము, దానివలన భేదభావము కలుగుచున్నవి. త్రాడును చూచి పాము అనుకొన్నవానికి భయము కలుగును. అది తాడు అని తెలియగానే భయము తొలగిపోవును. అలాగే జ్ఞానము వల్ల మాయను అధిగమించి, మోక్షము పొందుట సాధ్యము.

**విశిష్టాద్వైతం:** ఇది రామానుజాచార్యులు ప్రతిపాదించిన మార్గము. నిత్యానపాయినియై, నారాయణునితో సదా కలసి ఉండే లక్ష్మీదేవికి వారిచ్చిన ప్రాధాన్యత వల్ల ఈ సిద్ధాంతమును శ్రీవైష?వం అంటారు. నారాయణ ఆరాధనలో కులవివక్షతను పూర్తిగా త్రోసిపుచ్చిన మార్గమిది.

జీవుడు, ప్రక ృతి, ఈశ్వరుడు ఈ మూడూ సత్యములని విశిష్టాద్వైతము అంగీకరిస్తున్నది. చిత్ అనబడే జీవునితోను, అచిత్ అనబడే ప్రక ృతితోను కూడియే ఈశ్వరుడు ఉండును. శరీరములో జీవుడున్నట్లే, జీవునిలో అంతర్యామిగా శ్రీమన్నారాయణుడు ఉండును. ఆజ్ఞానవశమున జీవుల సంసారబంధమున చిక్కుకొందురు. భగవదను గ్రహమువలన, సద్గురుక ృప వలన, భగవంతునకు శరణాగతులైనవారు అజ్ఞానమునుండి విముక్తులై, మరణానంతరము మోక్షము పొందుదురు. అలా నారాయణ సాన్నిధ్యము పొందినవారికి మరుజన్మలేదు.

**ద్వైతం:** ఇది మధ్వాచార్యులు (ఆనందతీర్థులు) ప్రతిపాదించిన తత్వము. మూడింటిలో చివరిది. పైరెండు సిద్ధాంతములనూ క్షుణ?ముగా అధ్యయనం చేసిన తరువాతప్రతిపాదింపబడింది. జీవుడు, జగత్తు, దేవుడు ఈమూడూ వేరు వేరనీ, వాటి మధ్య భేదం ఎప్పుడూ ఉంటుందని ప్రతిపాదించింది. సకల కల్యాణగుణ సచ్చిదానంద మూర్తియైన శ్రీమహావిష?వే సమస్తమునకు ఆధారము. వారివారి గుణ కర్మలన అనుసరించి జీవులు తమోయోగ్యులు, నిత్య సంసారులు, ముక్తియోగ్యులు అను మూడు విధములు. దేవునకు, జీవునకు గల సంబంధము యజమానికి, దాసునకు మధ్య గల సంబంధము వంటిది.

# ప్రమాదాల నివారణకు కోనేటి చుట్టూ కంచెఏర్పాటు



దొర్నిపాడుమే 25 పల్లె వెలుగు దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో గల కోనేటి చుట్టూ సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కంచెను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మిద్దెబాలయ్య , ఉపసర్పంచ్ హరిలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వచ్చేనెల 8 ,9 ,10 తేదీలలో జరిగే దేవర సందర్భంగా పారిశుద్ధ పనులు, మంచినీటి ట్యాంకుల శుభ్రత, డ్రైనేజీలలోని మురికిని తొలగించడం ,రహదారుల సౌకర్యం విద్యుత్ సౌకర్యం ,లాంటి అభివ ృద్ధి పనులకు శ్రీకారం చుట్టి చేపడుతున్నామన్నారు అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఉండేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు

# కామ్రేడ్ పి.వెంకటయ్య వర్ధంతి.

బేతంచెర్ల మే 25 (పల్లె వెలుగు ). బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ వ్యవస్తాపకులలో ముఖ్యులు, యూనియన్ ప్రథమ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పి.వెంకటయ్య వర్ధంతి సందర్బంగా,ఆదివారం నాడు లారీవర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికిపూల మాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం బేతంచెర్ల పట్టణం డ్రైవర్స్ కాలనీలో గల ఆయన స్థూపానికి సీఐటీయు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వై ఎల్లయ్య, వి.సుబ్బరాయుడు,ఎస్. సాధిక్ హుసేన్,వైబి వెంకటేశ్వర్లు,బి.రామాంజనేయులు మాట్లాడుతూ 30 సంవత్సరాలు ఆర్మీలో పనిచేసి,రిటైర్డ్ అయిన తర్వాత దిక్కు ముక్కు లేని లారీ కార్మికులను ఐక్య పరిచి,సహచర సీనియర్ లారీ డ్రైవర్లతో కలిసి లారీ వర్కర్స్ యూనియన్ ను వెంకటయ్య స్థాపించారు.లారీ డ్రైవర్ల క్లీనర్ల సమస్యలపై,ఇతర సంఘాల కార్మికుల సమస్యలపై నిరంతరం పని చేసేవారు. ఏ కార్మికునికి సమస్య వచ్చినా, కార్మికుల పక్షాన నిలబడి, యజమానులతో పోట్లాడి,కార్మికులకు న్యాయం చేసే వాడన్నారు.ఆయన బాటలోనే ఆయన కుమారుడు కామ్రేడ్ పి.సూర్యనారాయణ పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరిలో పని చేస్తూ కార్మికులకు అండగా నిలిచారన్నారు. బేతంచెర్ల మండలంలో సిపిఎం పార్టీని ఏర్పాటు చేశారన్నారు.అయితే సూర్యనారాయణ ఎదుగుదలను,కొంతమంది పెట్టుబడిదారులు ఓర్వలేక సూర్య నారాయణను బాంబులతో దాడి చేయించి,చంపించా రన్నారు.కుమారుడు సూర్య నారాయణ ను గుండాలు చంపినా కూడా,కామ్రేడ్ పి.వెంకటయ్య తుది శ్వాస విడిచే వరకు,బేతంచెర్ల మండల కార్మికుల శ్రేయస్సు కొరకు పోరు బాటలో పయ నించా రన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా కార్మిక,కర్షక వర్గం ఘన నివాళి అర్పించింది. ఆయన ఆశయాలను మన మందరమూ సాధించాలని ప్రతిన బూనారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మద్దిలేటి స్వామి, హరి ప్రసాద్, బాలక ృష?, రామచంద్రుడు, డి రాజు, శ్రీను, మధు,పాల్గొన్నారు.



# ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి గృహప్రవేశం





చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు) మే 25 : కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం శివరాంపురం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతనంగా నిర్మించిన ఇంటి గ ృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఇంటి గ ృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, చంద్రబాబు తనయుడు లోకేష్, లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణిలు పాల్గొన్నారు. అనంతరం టిడిపి శ్రేణులు, కుప్పం ప్రజలు భారీ సంఖ్యలో గ ృహప్రవేశానికి హాజరయ్యారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మా కుటుంబానికి అండగా నిలుస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజల సమక్షంలో నేడు ఇంటి గ ృహప్రవేశంకు వచ్చి మీరు చూపించే ప్రేమ ఆత్మీయత మరువలేని అనుభూతిగా మిగిలిపోతాయని పేర్కొన్నారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి మాట్లాడుతూ... కుప్పంలో సంతింటికి గ ృహప్రవేశ కార్యక్రమం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. గత 36 ఏళ్లుగా మా కుటుంబానికి అండగా ఉంటూ మమ్మల్ని ముందుకు నడిపిస్తూ మాకు ఆత్మబంధువులైన కుప్పం నియోజకవర్గం ప్రజల ఆశీస్సులు నడుమ గ ృహప్రవేశం జరగడం సంతోషకరమన్నారు.



# అమ్మ మనసు

ఇది పూరిగుడిసెలోని పచ్చి బాలింత కథ. బయట హోరున వర్షం. కొబ్బరాకు పందిరిలాంటి పూరిపాక పైకప్పు ఆ వర్షాన్ని ఆపలేకపోతోంది. ఎక్కడికక్కడ కారిపోతోంది. ఒళ్లోని పసిబిడ్డ తడిసిపోతాడన్న బెంగతో ఆ తల్లి చీరకొంగును గొడుగులా ఎత్తి పట్టుకొంది. అయినా పసికందు నానిపోతూనే ఉన్నాడు– 'వాననీటితో కాదు, ఆ దీనురాలి కన్నీటితో...' అన్నాడు గాథాసప్తశతిలో అజ్ఞాత కవి. అది కన్నతల్లి కడుపుతీపికి కరుణ రసాత్మకమైన వ్యాఖ్యానం. 'అవును నిజం, అవును నిజం చేదువిషం జీవఫలం' అని మహాకవి శ్రీశ్రీ ఊరికే అనలేదు. త్యాగమూర్తులైన పేద తల్లుల జీవితాలన్నీ పరమ విషాద కావ్యాలు. అనంతుడి భోజరాజీయంలో... పులిపంజాను తప్పించుకొంటూ ఓ గోమాతదయనీయంగా అర్థిస్తుంది– 'ముద్దులపట్టి! అతడు పుట్టి ఏడెనిమిదినాళ్ల పాటి గలడు... ఇంతియ పూరియు(పూరిగడ్డి) మేయ నేర్వడు... ఏన్ జని కడుపార చన్నుడిపి చయ్యన వచ్చెద...' నీకు పుణ్యంఉంటుంది, ఒక్కసారి విడిచిపెట్టు అంటూ ప్రార్థిస్తుంది. అమ్మదనానికి అరమరికలు తెలియవు. మానవులు, జంతువులన్న తేడాలుండవు. అమ్మ– అమ్మే! మనిషికి లభించే మహోన్నత సుఖ అనుభూతుల్లో అత్యున్నతమేదన్న ప్రశ్నకు– 'కన్నబిడ్డను కావలించుకోవడం' అని చెప్పారు మన పెద్దలు. 'ముక్తాహార కర్పూర సాంద్ర పరాగ ప్రసరంబు చందనము చంద్రజ్యోత్స్నయున్– పుత్రగాత్ర పరిష్వంగ సుఖంబునట్లు హృద్యంబే?... ముత్యాల హారాలు కర్పూర పరాగం, మంచిగంధం వెన్నెల... ఏవైనా బిడ్డను హత్తుకొన్నప్పటికన్నా సుఖంగాను, చల్లగానూ ఉంటాయా' అన్నాడు శకుంతలోపాఖ్యానంలో నన్నయ. ఆత్మజుల ఆలింగన సౌఖ్యం అత్యంత సుఖావహం కాబట్టే– పిల్లలు పుట్టడం ఆలస్యం అయితే స్త్రీమూర్తులు ఆందోళన చెందుతారీ దేశంలో. అమ్మదనం కోసం ఎంతగానో ఆరాటపడతారు. తన కన్నుల పంట తనను విడిచి కనుమరుగైపోతుంటే ఆ కడుపుకోత ఎంత బాధాకరమైనదో– శంకరుల తల్లి ఆర్యాంబనో, కరు?డి తల్లి కుంతీమహాదేవినో అడిగితే తెలుస్తుంది. చేతికందిన కొడుకు సర్వసంగ పరిత్యాగియై ఒంటరిగా వదిలిపోతుంటే ఆర్యాంబ ప్రాణం ఎంతగా విలవిల్లాడిపోయిందో విద్యారణ్య మహర్షి తమ శంకరవిజయంలో హృద్యంగా వివరించారు%౦ కరు?ణ్ని నీటిపాలు చేద్దామని కాదు– బిడ్డతో సహా గంగలో దూకి ఆత్మహత్య చేసుకొందామని కుంతి గంగాతీరానికి చేరింది. విధివశాన ఒక పెట్టె తీరానికి కొట్టుకొచ్చింది. ఆత్మహత్యయు శిశుహత్యయనక, గంగపాలు కానున్న ఈ దీనురాలిమీద భువనబంధునకే జాలిపుట్టెనేమొ! పెట్టె పంపించి తెరువు చూపెట్టినాడు' అనుకొంది – కరుణశ్రీ కుంతీవిలాపంలో. నీ వరహాల మోము నేనెన్నటికైన చూతునె! ఏ యమయైన ఇంత నీకు అన్నము పెట్టి ఆయువు ఇడినప్పటి మాట గదోయి నాయనా!' అంటూ పొగిలిపొగిలి ఏడ్చింది. ఆయువుంది కరు?డికి. కాబట్టే బిడ్డను సూతుడు చేరదీశాడు. స్లొవేకియాలో తాజాగా ఇలాంటిదే జరిగింది. వెయ్యి కిలోమీటర్ల దూరానగల ఉక్రెయిన్ నుంచి రైలులో వచ్చిన 11 ఏళ్ల ఒంటరి బాలుణ్ని చూసి అక్కడి అధికారులు ఆశ్చర్యపోయారు. భీకర యుద్ధ వాతావరణంలో కుటుంబసభ్యులు అనారోగ్య స్థితివల్ల దేశం విడిచి రాలేకపోయారు. పిల్లవాడైనా చల్లగా బతకాలన్న




ఆశతో– పొరుగుదేశానికి పంపేశారు. 'వీనిని ఏ తల్లి చేతిలోనైన పెట్టి మాట దక్కింపు మమ్మ! నమస్సులమ్మ' అన్న కుంతీదేవి మాదిరే, స్లొవేకియాలోని బంధువు ఫోన్ నెంబరు పిల్లవాడి చేతిమీద రాసి ఒంటరిగా బండి ఎక్కించారు. అధికారులు చూసి చుట్టాల ఇంటికి చేర్చారు. బిడ్డకు దూరమవుతున్న ఆ సమయంలో తల్లి సంగతి తలచుకొంటే మాత్రం ఒళ్లు జలదరిస్తుంది. మనసు కలవరపడుతుంది!??

అందుకే ఒకసారి ఆలోచించండి...!!

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

## శ్రీ దొర్వి చెంచు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా 41 రోజుల పండుగ





రుద్రవరం ప్రతినిధి మే 25 పల్లె వెలుగు) నంద్యాల జిల్లా రుద్రవరం మండలం సమీపంలో గల శ్రీ దొర్వి చెంచు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ధ్వజ ప్రతిష' నిర్వహించి 41 రోజులు పూర్తి కావడంతో ఆదివారం నాడు 41 రోజుల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ, హెూమాలు, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ వంటి పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ పూజలు రామడుగు కౌశి విశ్వనాథ శర్మ, శేష ఫణి శర్మ, మరియు ఆలయ పూజారి నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. అలాగే భక్తుల కోసం ఆలయ కమిటీ వారిచే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా చిన్నపిల్లలచే కోలాటం కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు రుద్రవరం గ్రామ మండల పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

# విజయవంతంగా 56వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం..




కోవెలకుంట్ల :: సంజామల (ప్రతినిధి మే:25 పల్లె వెలుగు) పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆద్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 56వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరికి సేవ చేస్తున్న డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి సేవలు అభినందనీయమనీ అన్నారు. ఆయనకు తన తండ్రి ఇచ్చిన 10 ఎకరాల స్థలాన్ని పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తున్నారని అన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. 56వ మెగా వైద్య శిబిరంలో 1500 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్, షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు.



కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.



# యోగా ఆసనాల ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు పల్లె వెలుగు) యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా నగరపాలక సంస్థ అధ్వర్యంలో బిర్లా కాంపౌండ్‌లోని ఖానా–ఖజానా నందు ప్రతి రోజూ ఉదయం 6 గంటలు నుండి 7 వరకు నిర్వహిస్తున్న యోగా ఆసనాల శిక్షణను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు కోరారు. ఆదివారం ఆయన ఖానా–ఖజానా వద్ద యోగా ఆసనాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. యోగా సాధనతో బహుళ ప్రయోజనాలు చేకూరతాయని, యోగా సాధనతో మానసిన, శారీరక ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుందని, రోగనిరోధక శక్తిని పెంచుతుంది, ఒత్తిడిని తగ్గిస్తుందని, శ్రేయస్సును పెంచుతుందని పేర్కొన్నారు. యోగా ఆసనాలు శరీర వశ్యతను, బలాన్ని, సమతుల్యతను పెంచుతాయని, ప్రశాంతత, ఆధ్యాత్మిక చింతన వృద్ధి చెందుతాయని తెలిపారు. కావున ప్రతి పౌరుడు యోగాను రోజువారి జీవితంలో భాగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈ గిరిరాజు, పారిశుధ్య తనిఖీదారుడు అనిల్, తదితరులు పాల్గొన్నారు.




## కుటుంబ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి



పల్లె వెలుగు) గడివేముల కూడిన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జనసేన మండల నాయకులు ధరణి చంద్రమోహన్ అన్నారు. మండల కేంద్రంలోని జనసేన కార్యాలయంలో ఆదివారం క్రియాశీల కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు .అనంతరం క్రియాశీల కార్యకర్తలకు ఐడి కార్డులను, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఇచ్చిన ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. జనసేన పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జి చింతా సురేష్ బాబు కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. జనసేన పార్టీలో కార్యకర్తల మూల స్తంభాలన్నారు. కార్యకర్తలు సైనికుల పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు మహమ్మద్ రఫీ, కార్యకర్తలు సూర్యనారాయణ రెడ్డి, ఫరూక్, సురేష్ బాబు, సుధాకర్ రెడ్డి, రవికుమార్, వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి మద్దిలేటి పాల్గొన్నారు

## టిడిపి ఇంచార్జిగా వస్తే మద్దతు ఇవ్వండి

### గోగిశెట్టి నరసింహారావు



శిరివెళ్ల (పల్లె వెలుగు)):– ఆళ్లగడ్డ తాలూకా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు పార్టీ అధిష్టానం అప్పగిస్తే మద్దతుగా అండగా నిలబడాలని తెలుగుదేశం పార్టీ పెనుగొండ పరిశీలకులు గోగిశెట్టి నరసింహారావు కోరారు. మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో కడపలో జరుగుతున్న మహానాడు కు వెళుతూ ఆయన తన స్వగృహంలో పార్టీ నాయకులకు అభిమానులకు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఇటీవల ఆళ్లగడ్డ నియోజకవర్గానికి సంబంధించి గోగిశెట్టి నరసింహారావుకు టిడిపి ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తారన్న ప్రచారం జోరు అందుకు ఉండడంతో ఆయన వీరారెడ్డి పల్లె గ్రామానికి వచ్చి మద్దతు ఇవ్వాలని కోరడంతో అత్యధిక ప్రాధాన్యత సంతరించుకున్నది. ఈ సందర్భంగా భారీ కాన్వాయ్ తో కడప పట్టణంలో జరుగుతున్న మహానాడు వేదిక వద్దకు గోగి శెట్టి నరసింహారావు వెళ్లడం విశేషం.

## మిత్రమా...ఎలా ఉన్నావ్?

### పూర్వ విద్యార్థుల కుశల ప్రశ్నలు

### గురువులకు ఘన సన్మానం







శిరివెళ్ళ:(పల్లె వెలుగు)) మండల పరిధిలోని ఎర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004బి05 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివార ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు పూలమాల వేసి సాంప్రదాయ బద్ధంగా సభ స్థలానికి ఆహ్వానించారు. పూర్వ విద్యార్థులంతా ఉపాధ్యాయులను ఉపాధ్యాయులను పుష్ప గుచ్చలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ కీలకమైనదని బంగారు భవిష్యత్తు బాటలు వేసుకుని సమయం ఇదే.. ఇదే సమయంలో పలు ప్రాంతాలను నుంచి వచ్చిన స్నేహితులు పరిచయాలు పెరిగి స్నేహ బంధాలుగా మారుతాయిన్నారు. స్నేహితులందరూ ఒక చోట చేరి 20 ఏళ్ల తర్వాత నాటి స్నేహితులంతా ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బిట్ కాయిన్ పాస్ వర్డ్ కోసం... ఎంత దారుణం!

బిట్‌కాయిన్ పాస్‌వర్డ్ కోసం ఓ ఇటాలియన్ క్రిప్టో వ్యాపారిని కిడ్నాప్ చేసి, విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌లో బంధించి, చిత్రహింసలకు గురిచేసిన ఘటన అమెరికాలో సంచలనం సృష్టించింది. ఈ దారుణానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై కెంటికీకి చెందిన క్రిప్టో మిలియనీర్ జాన్ వోల్ట్జ్ (37)ను పోలీసులు అరెస్టు చేశారు. అతనికి కోర్టు బెయిల్ నిరాకరించి, జైలుకు పంపింది. ఈ కేసులో వోల్ట్జ్‌కు 25 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, ఇటలీలోని ట్యూరిన్‌కు చెందిన మైఖేల్ వాలెంటినో టియోఫ్రాస్టో కార్టురాన్ (28) అనే క్రిప్టో వ్యాపారి పర్యాటకం, భాషా అధ్యయనం కోసం మే 6న అమెరికాకు వచ్చాడు. దాదాపు 30 మిలియన్ డాలర్ల విలువైన క్రిప్టో ఆస్తులున్న కార్టురాన్, న్యూయార్క్‌లోని సోహో ప్రాంతంలో ప్రిన్స్ స్ట్రీట్‌లోని ఓ విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌కు చేరుకున్నాడు. అయితే, అక్కడ అతనికి ఊహించని పరిణామాలు ఎదురయ్యాయి ప్రాసిక్యూటర్ల కథనం ప్రకారం, ఆ అపార్ట్‌మెంట్‌ను 'క్రిప్టో కమ్యూన్'గా మార్చేసిన జాన్ వోల్ట్జ్, కార్టురాన్‌ను నిర్బంధించాడు. అక్కడ స్ట్రిప్పర్ పోల్స్, ఖరీదైన క్రిస్టల్ షాంపేన్ కేసులు కూడా ఉన్నాయని అధికారులు తెలిపారు. కార్టురాన్ వద్ద ఉన్న క్రిప్టో సంపదను కాజేయాలనే దురుద్దేశంతో, అతని బిట్‌కాయిన్ పాస్‌వర్డ్ చెప్పాలంటూ వోల్ట్జ్ చిత్రహింసలకు గురిచేశాడు.

# అపూర్వ సమ్మేళనం







## -ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

కొత్తపల్లి– పల్లె వెలుగు): మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ విద్యామందిర్ హైస్కూల్ నందు ఆదివారం ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో చదువుకొని 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా 2001 సంవత్సరం నుంచి 2018 వరకు పదవతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు పాఠశాలలో వారి అనుభావలు, అనుభూతులు, ప్రస్తుతం వారి పరిస్థితులను ఉపాధ్యాయులతో కలసి పంచుకున్నారు. ఉపాధ్యాయులు కూడా వారి విద్యార్థులతో జ్ఞాపకాలు, అనుభూతులు అనుభావాలను పంచుకున్నారు. అదేవిధంగా పూర్వవిద్యార్థులు ఉపాధ్యాయులు మల్లయ్య, లాలన్న, నాగన్న, రఘురాం. నీలకంఠం, రమణారెడ్డి, వేణుగోపాల్, ఉషేనాషే, శివశాంక్, సుజాత, శ్రీలక్ష్మి కి శాలువలుతొ, మెమెంటోలతో సన్మానించారు. అంతకు మునుపు పూర్వ విద్యార్థులు పాఠశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ రుణాల మంజూరులో పేదలకు మొండిచేయి

# ఉపాధిలో స్థిరపడిన వారికి, పెద్దపీట

### బిసి కార్పొరేషన్ రుణాల మంజూరులో అర్హులకు నిరాశ-




**పాములపాడు మే 25 పల్లె వెలుగ )-:** కూటమి ప్రభుత్వం యువత స్వయం ఉపాధిలో రాణించాలని ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద బీసీలకు బీసీ రుణాలు అందని ద్రాక్ష అయినా!" అర్హులైన నిరుద్యోగులకు మొండి చెయ్యి!! రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న బిసి నిరుద్యోగుల ఆవేదన !!. ఉపాధి లేని వారికి రుణాల మంజూరు లేదా!.. గ్రామీణ ప్రాంతంలో ఇంకా రాజరిక వ్యవస్థ నడుస్తుందా!! రాజరికపాలనలో రాజుల ఏక చక్రాధిపత్యం కొనసాగేలా ఒకే నిర?యాధికారాన్ని కొనసాగిస్తూ తన అనుచరులకు లబ్ధి పొందేలా చేసే ప్రక్రియ నేడు గ్రామాల్లో ఇంకా కొనసాగుతుందా!! నిరుపేద బీసీల అభివృద్ధికి ఆటంకంగా ఇంకా రాజకీయ పెత్తనం కొనసాగుతుందా!! అంటే అవుననే ప్రజల్లో చర్చ జరుగుతుంది .. నిరుద్యోగిత నిర్మూలన, ఉపాధి కల్పన, యువతకు ఆర్థిక స్వాలంబన చేయటానికి అనేక పథకాలతో కూటమి ప్రభుత్వం అభివృద్ధి బాటలో పయనిస్తూ నిరుపేద బీసీల సంక్షేమం కోసం, ఆర్థిక అభివృద్ధి కోసం పలు పథకాలు అమలు చేస్తోంది.. ప్రభుత్వం అర్హులైన నిరుపేద బీసీలకు కోసం నిర్విరామంగా కృషి చేస్తోంది. ఇందుకోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతూ ప్రభుత్వ పథకాలను నిరుపేద బీసీ యువతకు అందించేలా కృషి చేస్తోంది. ఈకోవలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ రుణాలను మంజూరు చేయటానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా దరఖాస్తులు అధికారులకు అందించే ప్రక్రియ కూడా పూర్తయింది.. అయితే ఈ క్రమంలో భాగంగా నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో అర్హులైన నిరుద్యోగులకు, నిరుపేద యువతకు యూనిట్ల మంజూరులో అన్యాయం జరిగిందని చర్చ జరుగుతుంది.. ఇప్పటికే అధికారులు లబ్ధిదారులని ఎంపిక చేసి ఫైనల్ జాబితాని సిద్ధం చేశారు.. అయితే ఒక గ్రామానికి చెందిన ఓ అగ్రవర? నాయకుడి పెత్తనం జోక్యం వల్లే ఒకే వర్గానికి సంబంధించిన ఇప్పటికే ఉపాధి పొందుతున్న కొంతమంది తన అనుచర వర్గానికి బీసీ కార్పొరేషన్ రుణాల మంజురు లో కీలక పాత్ర పోషించినట్లు ప్రజల్లో చర్చ జరుగుతుంది.. బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు పాములపాడు మండలానికి బీసీలకు 55 యూనిట్లు, కాపులకు 4 యూనిట్లు, ఈ బీసీ 2 యూనిట్లు, వైశ్య ఒక యూనిట్, బ్రాహ్మణ ఒక యూనిట్. వీటిలో 59 యూనిట్లు మంజూరు చేయబడ్డాయి. మొత్తం 606 దరఖాస్తులు రాగా, వాటిలో 464 దరఖాస్తులు అర్హత పొందినవి. వీటిలో బీసీలకు 55 యూనిట్లు, కాపులకు 2 యూనిట్లు, వైశ్య ఒకటి, బ్రాహ్మణ ఒకటి మంజూరు చేయబడ్డాయి. సాధారణంగా బీసీ రుణాల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు స్వయంగా గ్రామాల్లో వారి కుటుంబ స్థితిగతులను పరిశీలించి ఎవరు నిరుపేద వర్గాల చెందినవారు గుర్తించి బీసీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపిక జరగాలి.. కానీ ఎక్కడ అలాంటి ప్రక్రియ జరగలేదు.. దరఖాస్తులు తీసుకున్నారు రాజకీయ నాయకులు చెప్పిన పేర్లను జాబితాలో చేర్చారు లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారు.. ఆల్రెడీ ఉపాధి పొందుతున్న వారి పేర్లు కూడా ఓ రాజకీయ నాయకుడు తమ అనుచర వర్గానికి ఇచ్చినట్లు ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. ఏకపక్ష నిర?యాలే తీసుకొని ఇలాంటి రుణాలు మంజూరు చేస్తే నిరుపేదలు నిరుపేదలు గానే ఉండిపోవటం కాకుండా ఉపాధి లేని కుటుంబాలు ఆర్థిక స్థితిగతులు అడుగంటి పోయేలా గ్రామీణ భారతం ఉంటుందన్నది యంత్రాంగం గుర్తించాలి. ఎంపిక చేసిన లబ్ధిదారులు ఇద్దరు ముగ్గురు మాత్రమే అర్హతకు నోచుకున్న వారినట్లు తెలుస్తోంది.. మిగతా అందరు కూడా ఆల్రెడీ ఇప్పటికీ స్థిరపడి స్వయం ఉపాధిలో ఉంటూ కొనసాగుతున్న వారిని మళ్లీ ఈ రుణాలను మంజూరు చేసే జాబితాలో ఎంపిక చేసినట్లు గ్రామాల్లో విస్తృత చర్చ జరుగుతున్నాయి. ఏమైనా రాజకీయ పోకలతో కాకుండా కేవలం దరఖాస్తు చేసుకున్న బీసీ వర్గాల నిరుపేద యువకుల ఆర్థిక స్థితిగతులను వారి కుటుంబ నేపథ్యాన్ని గుర్తించి రుణాలు మంజూరు చేయటం వల్లే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుంది. కానీ స్థానికంగా గ్రామాల్లో అలాంటి జరగకపోవడం వల్ల నిరుద్యోగులు నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారు.. రాజకీయ పలుకుబడి ఉన్న వారికి మాత్రమే బీసీ రుణాల్లో స్థానం దక్కుతుంది.. మండలంలోని ఓ గ్రామంలో బీసీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికలో కీలక పాత్ర పోషించినట్లు చర్చ జరుగుతుంది.. అది కూడా ఓ బీసీ నాయకుడు అయితే బీసీల కష్టనష్టాలు తెలిసి వారి అర్హతల్ని అంచనా వేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అందులో అర్థం ఉంటుంది.. కానీ బీసీ వర్గాలకు సంబంధం లేని ఓ నాయకుడు తన కన్ను సన్నుల్లో బీసీ రుణాల లబ్ధిదారుల ఎంపికలో తన అనుచర వర్గానికి ఎక్కువ వచ్చేలాగా పావులు కలిపినట్లు బిసి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు వాపోతున్నారు.. మండల కేంద్రంలో పాములపాడు లో ఒకరిద్దరు మినహా అందరూ ఉపాధి పొందుతున్న వారిని ఓ రాజకీయ నాయకుడు తన అనుచరులకు రుణాల ను వచ్చేలాగా చేస్తూ నిజమైన నిరుద్యోగులకు స్థానం కల్పించకపోవడం ఎంతవరకు సమంజసమని బిసి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువకులు ప్రశ్నిస్తున్నారు. దారిద్ర రేఖ దిగున ఉన్న బీసీ నిరుపేద వర్గాలకు మాత్రమే బీసీ రుణాలను అందేలా లబ్ధిదారుల జాబితాను తయారు చేయాలి. కానీ అన్ని రకాలుగా స్థిరపడి ప్రస్తుతం ఉపాధి పొందుతున్న వారు, రాజకీయ పలుకుబడి ఉన్న వారికి మాత్రమే ఈ రుణాల లబ్ధిదారుల జాబితా లో ఉన్నట్లు తెలుస్తోంది.. ఇద్దరూ లేదా ముగ్గురు మాత్రమే నిజమైన నిరుపేదలను మినహాయిస్తే... మిగిలిన యూనిట్ల మంజూరులో ఆ రాజకీయ నాయకుడి కనుసన్నుల్లో సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ప్రజాప్రతిథులు అధికారులు బిసి కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికకు అర్హులైన వారిని ఎంపిక చేయాలని ఆ యూనిట్లకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు కోరుతున్నారు. వాస్తవానికి బీసీ వర్గానికి సంబంధం లేని ఓ రాజకీయ నాయకుడి సిఫారసు చేసిన పేర్లనే అధికార యంత్రాంగం లబ్ధిదారుల జాబితాలో చేర్చినట్లు జోరుగా చర్చలు జరుగుతున్నాయి.

## దంచికొట్టిన వర్షం





**కొత్తపల్లి- పల్లె వెలుగు** మండలంలో ఆదివారం సాయంత్రం వర్షం దంచికొట్టింది. మండలంలోని కపిలేశ్వరం, ఎర్రమఠం, ముసలిమడుగు,గుమ్మడాపురం, సింగరాజుపల్లె, శివపురం, లింగాపురం, జడ్డువారిపల్లె, గోకవరం, ఎదురుపాడు, కొక్కెరంచ, దుద్యాల, నందికుంట, బావాపురం, వీరాపురం, గువ్వలకుంట్ల గ్రామాలతోపాటు మండల కేంద్రం కొత్తపల్లిలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వీరాపురం గ్రామంలో ఎస్సీకాలనీ, కొత్తపల్లి, గువ్వలకుంట్ల ప్రదాన రహదారిలో వర్షపునీరు నిలిచింది. గువ్వలకుంట్ల గ్రామంలో ఎస్సీకాలనీలో రోడ్లు జలమయం అయ్యాయి. ఆత్మకూరు – సంగమేశ్వరం ప్రధాన రహదారిలో ఎం లింగాపురం గ్రామంలో రోడ్డుపై నీరు నిలిచి ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడాల్సివచ్చింది. బట్టువారిపల్లె గ్రామంలో ఓ టెంకాయ చెట్టు ప్రదాన విద్యుత్ తీగలకు ఈదురు గాలులకు తగడంలో ఎప్పుడు పడిపోతుందోనని ప్రజలు భయబ్రాంతులకు గురిఅవుతున్నారు. ఆ విద్యుత్ లైన్ తొలడించి కొత్తవిద్యుత్లన్ వేయమని అధికారులను కొరిన స్పందించలేదని గ్రామస్థుడు మునిరంగ తెలిపారు. అదికారులు స్పందించి ప్రమాదంవాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆరోగ్యకరమైన సమాజం కోసం ఆరోగ్యం పై అవగాహన సదస్సు




**నంద్యాల ప్రతినిధి. మే 25 .పల్లె వెలుగు ):** ఆరోగ్య భారతి ఆరోగ్యకరమైన సమాజం కోసం ఆరోగ్య అవగాహనను ప్రోత్సహించడానికి నంద్యాల జిల్లా అధ్యయన తరగతిని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ఎ. కుమారస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలు డాక్టర్ జి. సహదేవుడు,డాక్టర్ శ్రీ విష?వర్ధన్ రెడ్డి, డాక్టర్ రామ్ మోహన్,డాక్టర్ %ూ%. బాల వెంకట కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. పరమేశ్వర రెడ్డి(జిల్లా అధ్యక్షుడు టి. చెన్నకేశవులు,(జిల్లా కార్యదర్శి) డాక్టర్ ఎస్. బాలవెంకట కృష్ణ నగర్ అధ్యక్షుడు కుటుంబాలను ఆహ్వానించారు, కార్యక్రమం తర్వాత భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో వృధ్యాప్యం లో వచ్చే కీళ్ల వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయవలసిన వ్యాయామాలు,ఆహారంలో చేర్చుకోవాల్సిన పదార్థాల గురుంచి డా.విష్ణు వర్ధన్ రెడ్డి ,దంత సమస్యలు వాటి పరిరక్షణకు చేయవలసిన పనుల గురుంచి డా.రాం మోహన్ ,ఆయుర్వేదం ఆరోగ్యం గురుంచి డా.బా లవెంకట కృష్ణ ,ఆరోగ్య కర శరీరం వాటి కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురుంచి డా.గెలివి సహదేవుడు వచ్చిన కార్యకర్తలు మరియు మిగిలిన సభ్యులందరికి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియ చేశారు.

## కూటమి ప్రభుత్వ పథకాలు జన సైనికుల ద్వారా

# పార్టీ బలోపేతానికి కృషి చేయండి.

### జనసేన మండల నాయకుడు ధరణి చంద్రమోహన్.




**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలో జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి మండల ఇతర గ్రామాల నుంచి జనసేన కార్యకర్తలు సమక్షంలో సమావేశం నిర్వహించి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు .అనంతరం క్రియాశీల కార్యకర్తలకు ఐడి కార్డులను, ఆ కార్డు యొక్క ప్రాముఖ్యత కార్డు ఉన్నటువంటి ఇన్సూరెన్స్ విధి విధానాల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగింది, తదనంతరం పవన్ కళ్యాణ్ ఇచ్చిన ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. జనసేన పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జి చింతా సురేష్ బాబు కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. జనసేన పార్టీలో కార్యకర్తల మూల స్తంభాలన్నారు. కార్యకర్తలు సైనికుల పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన శ్రీ చింతా సురేష్ బాబు అన్న ఆదేశానుసరం గడివేముల మండలం లో క్రియశీలక సభ్యత్వ కిట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల నాయకులు ధరణి చంద్ర మోహన్ మరియు మహమ్మద్ రఫీ, సుర నాగేశ్వర రెడ్డి ,కార్యకర్తలు పుల్లా రెడ్డి,సురేష్ బాబు, రవి కుమార్,సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు,మద్దిలేటి, ఫరూక్ జనసేన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ శేఖర్ కు పోలీస్ లాంచనాలతో అంతక్రియలు





**ఆళ్లగడ్డ. మే 25 . పల్లె వెలుగు ):** నంద్యాల జిల్లా కోయిలకుంట్ల స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సా్ర్ర్త్రి. శేఖర్ విధులలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణానికి రావడం జరిగింది. విధులు ముగించుకొని తిరిగి వెళుతున్న క్రమంలో నేటి తెల్లవారుజామున ఆగి ఉన్న మోటార్ సైకిల్ ను పాల వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలైన సాత్రి శేఖర్ నంద్యాల ఉదయానంద హాస్పటల్ కు తరలిస్తుండగా చనిపోవడం జరిగింది. సంఘటన తెలుసుకున్న జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శేఖర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం సంబంధిత అధికారులకు పోలీస్ శాఖ తరపున ఆర్థిక సహాయం మరియు పోలీస్ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భగా ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ ఆధ్వర్యంలో శేఖర్ మృదేహానికి పోలీసు లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. మరియు కుటుంబానికి పోలీస్ శాఖ తరపున లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. సాత్రి. శేఖర్ స్వగ్రామం చాగలమర్రి మండలం మద్దూరు గ్రామం ఇతను 2018 బ్యాచ్ కి చెందిన కానిస్టేబుల్ నియమితులయ్యాడు. ఇతనికి ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు.



## నేర ప్రవృత్తిని విడనాడి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలి





**-రౌడీ షీటర్లు మరియు నేర చరిత్ర గల వారి కదిలికలపై నిరంతరం నిఘా**

**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల ప్రతినిధి. మే 25 . (పల్లె వెలుగు):** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధులలో రౌడీషీటర్లు నేరచరిత్ర కలవారికి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన వారు నిర్వహించే పనులు వారి జీవన విధానంపై నిఘా ఉంటుందని కౌన్సిలింగ్ వచ్చిన వారికి పోలీసు అధికారులు తెలియజేశారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తిని మానుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.





# రెడ్డిపల్లెలో అభయాంజనేయ స్వామి దేవస్థానంలో

# వైభవంగా 3వ వార్షికోత్సవ వేడుకలు



**రుద్రవరం ప్రతినిధి మే 25 (పల్లె వెలుగు** నంద్యాల జిల్లా రుద్రవరం మండలం రెడ్డిపల్లె గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం 3వ వార్షికోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామంలోని ఏకైక దేవస్థానంగా వెలుగొందుతున్న ఈ ఆలయంలో స్వామివారికి భక్తి శ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామ ృతాభిషేకంతో ఆరాధనలు ప్రారంభమయ్యాయి. అనంతరం పండితుల చేతుల మీదుగా విశేష అలంకరణ, ధూప దీప నైవేద్య సేవలు జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వేడుకల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోసం తాడు లాగే పోటీలు, పిల్లల కోసం వివిధ ఆటల పోటీలు, చిన్నారులచే కోలాట ప్రదర్శనలు, పలు సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. ఒకే ఆలయం కాబట్టి గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.



గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి క ృపకు భాగస్వాములయ్యారు.

## సంగమేశ్వరంలో భక్తుల సందడి



**కొత్తపల్లి- పల్లె వెలుగు:** పవిత్ర ప్రాచీన పుణ్యక్షేత్రమైన సప్తనది సంగమేశ్వరంలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం సెలవుదినం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది . సరస్వతీ నది పుష్కరాలలో 11వ రోజు కావడంతో సంగమేశ్వరం సమీపంలో రెండు పుష్కర నదులైన క ృష?వేణి, తుంగభద్ర నదుల మధ్య సరస్వతీ నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందనే నమ్మకంతో భక్తులు ఇక్కడి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి వేపధారు శివలింగానికి ప్రత్యేక పూజలు చేసుకొన్నారు. క్షేత్రానికి ఒంగోలు, బాపట్ల, కడప, ప్రొద్దుటూరు, మచిలీపట్నం, విజయవాడ, బళ్ళారి ప్రాంతాలనుంచి భక్తులు స్వామి వార్లను దర్శించుకున్నారు. ఓవైపు ఆకాశంలో మబ్బులు, మరోపక్క నల్లమల పచ్చదనం మధ్య సంగమేశ్వరం ఆలయం భక్తులకు, సందర్శకులకు కనువిందు చేస్తుంది.



# మహానాడు కోసం ఛలో కడప పిలుపునిచ్చిన మంత్రి ఫరూక్





**నంద్యాల ప్రతినిధి. మే 25 . (పల్లె వెలుగు ):**నంద్యాల లోని మంత్రి క్యాంపు కార్యాలయం రాజ్ థియేటర్ ఆవరణంలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ కీలక నేతలతో భేటీ అయ్యారు.నంద్యాల నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలతో మంత్రి ఫరూక్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కీలక భేటీ లో పాల్గొన్న మహానాడు కార్యక్రమానికి నంద్యాల నియోజకవర్గం ప్రత్యేక పరిశీలకుడు, శాసనమండలి సభ్యుడు పేరాబత్తుల రాజశేఖర్, నంద్యాల పరిశీలకుడు, రాష్ట్ర కార్యదర్శి పోతురాజు రవి కుమార్ పాల్గొన్నారు.

కడప లో జరగనున్న మహానాడుకు నంద్యాల నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.నంద్యాల పట్టణంలోని మొత్తం 42 వార్డులు, నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామం నుండి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు , ప్రజలు హాజరయ్యేలా సమన్వయ చర్యలు చేపట్టాలని నాయకులకు మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.మహానాడు కు వచ్చే కార్యకర్తల రవాణా, వసతి, భద్రతపై ముందస్తు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమగ్ర సన్నాహకాలు చేయాలని నియోజకవర్గం లోని నాయకులకు సూచనలు మంత్రి ఫరూక్ ఇచ్చారు.నియోజకవర్గ స్థాయి నాయకుల సమావేశానికి కీలక నేతలు పాల్గన్నారు.పార్టీ ప్రతిష్టను పెంపొందించేందుకు 27,28,29 తేదీలలో కడప లో నిర్వహిస్తున్న మహానాడు కు నంద్యాల నుంచి భారీగా కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి ఫరూక్ పిలుపు నిచ్చారు.





## ఆర్ఎంపి వైద్యులు చెన్నయ్యను పరామర్శించిన... మండల ఆర్ఎంపీ వైద్యులు



**పల్లె వెలుగు గడివేముల** గడివేముల మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో గత 30 సంవత్సరాలుగా ప్రజలకు ప్రథమ చికిత్స సేవలు అందిస్తున్న ప్రాథమిక వైద్యులు చెన్నయ్య గతంలో ఆర్ఎంపీడబ్ల్యూఏ సభ్యులుగా ఉంటూ రెడ్ క్రాస్ నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో చురుకుగ్గా పాల్గొంటూ ప్రస్తుతం గడివేముల మండలం ఆర్ఎంపిడబ్ల్యూఏ యూనియన్ ట్రెజరర్ గా పనిచేస్తూన్న చెన్నయ్య గత మూడు నెలల నుండి హార్ట్ స్ట్రోక్ కు గురై 2 స్టంట్ లు వేయించుకొని మంచానికే పరిమితం కావడంతో బీపీ,షుగర్ లెవెల్స్ పెరిగి కంటి చూపు దెబ్బతినడంతో మంచానికే పరిమితం కావడంతో గడివేముల మండల ఆర్ఎంపిడబ్ల్యూ యూనియన్ అధ్యక్షులు వి.వి. క ృష?య్య,సెక్రెటరీ వెంకటేశ్వర్లు,ప్రథమ చికిత్స వైద్యులు సుబ్బరాయుడు,అనంత కుమార్,గౌరవాధ్యక్షులు ఇందిరా వరదాచార్యులు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ బాబు,కళా మెడికల్ షాప్ రాజేష్ లు చెన్నయ్య ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు.

# భూములు కోల్పోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### సిపిఎం-ఆవాజ్

**ప్యాపిలి, మే 25.( పల్లె వెలుగు ) :** మండల పరిధిలోని జలదుర్గం,గొల్ల పల్లి బుగ్గ తదితర ప్రాంతాలలో సోలార్ ప్రాజెక్టును నిర్మిస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతం లో భూములు కోల్పోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు చిన్న రహమాన్, అవాజ్ కమిటీ మండల అధ్యక్షులు రసూల్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల వారు మాట్లాడుతూ ప్రభుత్వం సోలార్ ప్రాజెక్టు పేరుతో ఎన్నో ఏళ్లుగా రైతులు వ్యవసాయం చేసుకుంటున్న భూములు, పోరంబోకు భూములు, వంక భూములు వంటివాటిని సాకుగా చూపించి రైతుల నుంచి వ్యవసాయ భూములను బలవంతంగా లాక్కుంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు జీవనధారమైన భూములను సోలార్ కంపెనీ వారు తీసుకున్నట్లయితే సంవత్సరానికి 40 వేలు రూపాయలు కౌలు ఇవ్వాలని, లేదా 2013 చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సోలార్ ప్రాజెక్టులో రైతుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, అలాకాకుండా రైతుల నుండి అడ్డగోలుగా బలవంతంగా, దౌర్జన్యం గా లాక్కోవాలని చూస్తే రైతుల తరుపున పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని వారు




ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఖాసిం, కాజా, కిట్టు,హుస్సేన్ భాష, కార్పెంటర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## కడప ఐటిడీపీ చింతకాయల విజయ్ ని శాలువాతో సత్కరించారు ప్రొద్దుటూరు ఐటిడీపీ సభ్యులు



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 25** మహానాడు ఏర్పాట్లలో భాగంగా కడపలోని మహానాడు ప్రాంగణంలో ప్రతినిధుల రిజిస్ట్రేషన్ ట్రైనింగ్ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ఐటీడీపీ అధ్యక్షులు చింతకాయల విజయ గారిని సత్కరించిన ప్రొద్దుటూరు ఐటీడీపీ సభ్యులు ఖతీబ్ శంషుద్దీన్, ఫరూక్ , మురళి, బొమిశెట్టి చిన్న, రామక ృష్ణ శివా రెడ్డి

# మహానాడులో శ్రీ బాగ్ ఒప్పందం గురించి చర్చించాలి.

### 2014 విభజన హామీలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి... రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 25** శ్రీ బాగ్ ఒడంబడిక అనేది 16 నవంబర్ 1937న ప్రత్యేక ఆంధ్ర సమయంలో కోస్తాంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాల రాజకీయ నాయకుల మధ్య జరిగిన ఒక భారతీయ ఒప్పందం. అప్పటి ఆంధ్ర నాయకుల వైఖరి కారణంగా అభివ ృద్ధి సమస్యలకు సంబంధించిన శ్రీ బాగ్ ఒప్పందం రాయలసీమ ప్రాంత ప్రజలకు ముఖ్యమైన అంశం అని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటన తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సాగునీటిపారుదల అభివ ృద్ధి: వెనకబడ్డ రాయలసీమ ప్రాంతం కోస్తా ప్రాంతంతో సమానమయ్యే వరకు సాగునీటి సరఫరా విషయంలో రాయలసీమ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి. 1937 నవంబర్ 16న మద్రాసులో కాశీనాధుని నాగేశ్వరరావు గారి శ్రీబాగ్ రెసిడెన్స్‌లో ఈ ఒప్పందం కుదిరింది ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుపై అప్పటి ఆంధ్ర నాయకుల వైఖరి కారణంగా రాయలసీమ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న అభివ ృద్ధి సమస్యలను పరిష్కరించడం ఈ ఒప్పందం యొక్క ప్రధాన లక్ష్యం,కోస్తాంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాల నాయకులు ఈ ఒప్పందంలో భాగస్వాములు అయ్యారు, అయితే ఇంతవరకు శ్రీ బాగ్ ఒప్పందం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ అభివ ృద్ధి పైన రాయలసీమ కరువు పైన మాట్లాడకపోవడం సిగ్గు చేటు అందరూ రాయలసీమ ముఖ్య మంత్రులు అయినప్పటికీ ఈ ప్రాంతంపై స్పందించకపోవడం రాయలసీమను మోసం చేసినట్టేనని వారు తెలియజేశారు, రాయలసీమకు గత 100 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతూనే ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఏ ముఖ్యమంత్రి వచ్చినా రాయలసీమ ప్రాంత డిమాండ్లను ఎటువంటి పరిశ్రమలు కానీ పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను కానీ నిర్మించడంలో వెనుకడుగు వేస్తూ ఇక్కడి ఓట్లు సీట్లను మాత్రమే ఉపయోగించుకుంటున్నారు తప్పా ఈ ప్రాంతాన్ని అభివ ృద్ధి చేయడంలో పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, అదేవిధంగా 2014 రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఇంతవరకు నెరవేర్చకపోవడం ఈ ప్రాంత నిరుద్యోగులను అన్యాయం చేసినట్టేనని వారు విమర్శించారు, ఇచ్చిన హామీ ప్రకారం వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పి 11 సంవత్సరాల గడుస్తున్నా ఇంతవరకు రాయలసీమ ప్రాంతం గురించి కేంద్ర ప్రభుత్వం మాట్లాడకపోవడం చాలా దుర్మార్గమైన విషయం అని వారు విమర్శించారు, రాష్ట్ర ప్రభుత్వం వీటన్నింటిని



పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రాయలసీమమలో పెట్టాల్సిన స్టీల్ ప్లాంట్ కానీ పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను నిర్మించి ఈ ప్రాంత ముఖ్యమంత్రిగా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం, చట్టసభల్లో ఏక్కడే గాని రాష్ట్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ విభజన హామీల గురించి మాట్లాడిన దాఖలాలు లేవని ఇప్పటికైనా కూటమి రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి రాయలసీమ ప్రజల ఓట్లు సీట్ల కోసమే కాకుండా ఇక్కడి ప్రజల ఆకాంక్ష శ్రీ బాగ్ ఒప్పందం ఏదైతే ఉందో విభజన హామీలు కానీ వాటిని అమలు చేసి రాయలసీమను అభివ ృద్ధి చేసి ఈ ప్రాంత నిరుద్యోగం వలసలను కరువు ఆత్మహత్యలను అరికట్టాలని ఈ సందర్భంగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.....

## అల్పపీడనం ఎఫెక్ట్.. తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు

అల్పపీడన ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా చురుగ్గా కదులుతూ మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం, దీనికి తోడు అల్పపీడనం ఏర్పడటంతో రాష్ట్రంలో వర్షాలు ఊపందుకోనున్నాయి.

**అల్పపీడన ప్రభావం** ప్రస్తుతం మరఠ్వాడ, దాని పరిసర ప్రాంతాలు, ఉత్తర అంతర్గత కరా?టక ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఈ ఆవర్తనానికి అనుబంధంగా ఉన్న అల్పపీడనం రానున్న 24 గంటల్లో నెమ్మదిగా తూర్పు వైపు కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు తెలిపారు.

**తెలంగాణలో వర్షాలు ఇలా** ఈ అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు (నేటి నుంచి) పలు జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రధానంగా భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడవచ్చు. ఈ మూడు రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం అధికారులు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పాత భవనాలు, చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు.

# రోహిణి కార్తి ప్రారంభం.. రోహిణి కార్తి అంటే ఏంటి

**రాజుపాలెం మండలం పల్లె వెలుగు ప్రతినిధి మే 25** నేటి నుండి రోహిణి కార్తీ ప్రారంభం..రోహిణి కార్తీ అంటే ఏంటీ..!? ఎండలు ఎందుకు ఎక్కువగా ఉంటాయి ? రోహిణి కార్తీ వచ్చింది అంటే వామ్మో రోహిణి కార్తీలో ఎండలకు రోళ్ళు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ ఉంటుంది. నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తోలి రోజులలో కొద్ది కొద్దికగా ఉగాది నుండి తాపం పెరుగుతుంది. దిన దిన ప్రవర్ధన మానంగా సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని మనకు చూపిస్తాడు.మామములుగా ఉండే ఎండల వేడినే తట్టుకో లేమంటే ఎండాకాలంలో చివరి కార్తీ అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి. మరి ఈ సంవత్సరం రోహిణి కార్తీ ఏలా ఉంటుందో గమనిద్దాం. తేదీ. ఈ సంవత్సరం రోహిణి కార్తీ మే 25 న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తీ ఉంటుంది. రోహిణి కార్తీ ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు , ఎండ తీవ్రతలు , అగ్ని ప్రమాదాలు , ఉక్కపోతలు ఉంటాయి. ఎండ తీవ్రతకు శరీరం అలసిపో తుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్దలు తీసుకోవాలి. ఎక్కువ మట్టికుండ నీళ్ళు త్రాగడం ,మజ్జిగా , పండ్ల రసాలు , కొబ్బరినీళ్ళు , నిమ్మరసం , రాగి జావ , ఫలుదా లాంటివిఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది కొంత ఉపశమనం లభిస్తుంది.-మసాలాకు సంబంధించిన ఆహార పదార్ధాలు , వేపుళ్ళు , పచ్చళ్ళు , ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్ధాలు తినకూడదు. నీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయండి. అన్నిరకాల వయస్సు వారు ఎక్కువ కాటన్ దుస్తులు వాడండి , తెల్లని రంగు కల్గినవి , తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష? తాపం నుండి ఉపశమనం లభిస్తుంది. శారీరక తాపం తగ్గుతుంది. చిన్నపిల్లలకు మీరు ఉండే ఇంటి ఉషో?గ్రత తీవ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి. ఎవరైనా సరే ముదురు రంగు దుస్తులు వేయకపోవడం ఉత్తమం. ముఖ్యంగా సాటి జీవులైన పశు , పక్ష్యాదులకు త్రాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయండి. బాటసారులు ఎవరైనా సరే వాళ్ళు అడగక పోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నీళ్ళను అందివ్వండి, మీకున్న గ్రహభాదలు నివారణకు మార్గమై కొంత ఉపశమనం లభిస్తుంది. వర్షాకాలం, శీతాకాలం ఎలాగైనా గడిపేయొచ్చు కానీ ఎండాకాలంలో వేడిని, ఉక్కబోతను తట్టుకోవడం చాలా కష్టం. గత కొన్నేళ్లుగా వేసవి దెబ్బ మామూలుగా ఉండటం లేదు. ఉపరితల ఆవర్తనాల పుణ్యమా అని ఈ ఏడాది మాత్రం వేసవి నుంచి జాగ్రత్తగా గట్టెక్కేశాం. మేలో ఎండలు ఉంటాయి కానీ ఈ నెలలో సగభాగం వర్షాలతో గడిచిపోయింది. అందరికీ వరుణుడు రిలీఫ్ ఇచ్చినా రైతన్నలకు మాత్రం గోస మిగిల్చాడు. అదే బాధాకరం

# సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు ఎత్తివేత మానుకోవాలి

## గురుకుల కళాశాల ఎత్తివేత దళిత విద్యార్థులకు తీవ్ర నష్టం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నరసింహులు



**నారాయణఖేడ్ మే/25/ పల్లె వెలుగు** సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్ కళాశాలలు ఎత్తివేత నిర?యాని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ అనాలోచిత విధానాలతో దళిత పేద విద్యార్థులకు తీవ్రని నష్టం జరుగుతుందని కెవిపియఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొరారి నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు నారాయణఖేడ్ లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కార్యకర్తల సమావేశం జరిగింది.. ఈసందరరేగా కొరారి నర్సింలు మాట్లాడుతూ రాష్ట్రంలోని 11 జిల్లాలో 12 సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియట్ కళాశాలలను ఎత్తివేతకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అనాలోచిత నిర?యంతో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. జిల్లాలో రాయికోడ్ గురుకుల కళాశాలను ఎత్తివేత, కొండాపూర్ బైపిసి, జహీరాబాద్ ఎమ్మెల్టి, సింగూర్ ఒకే, హత్నూర ఫార్మా టెక్నాలజీ, బైపీసీ గ్రూపుల ఎత్తి వేతకు ప్రయత్నిస్తుందని అన్నారు. దీంతో పేద మంది విద్యార్థులు తీవ్ర నష్ట పోతారని అన్నారు. కళాశాలలు కోర్సుల ఎత్తివేతను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం తప్పదని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్, సామాజిక సంఘం నాయకులు కొటారి లలప్పు, నాందేవ్, వినోద్ పాల్గొన్నారు..

# వక్స్ బోర్డ్ బిల్లును వ్యతిరేకిస్తూ చేపట్టిన మానవ గొలుసు విజయవంతం.

## వేలాదిగా తరలివచ్చిన ముస్లిం మహిళలు, ముస్లిం సోదరుల మండలంలోని అన్ని గ్రామాలలో నిరసన తెలిపిన ముస్లింలు.



**పల్లె వెలుగు వెలుగోడు:** ఆల్ ఇండియా ముస్లిం బోర్డ్ ఆదేశాల మేరకు వక్ొసవరణ చట్టం కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా చేపట్టిన మానవ గొలుసు లో భాగంగా వెలుగోడు పట్టణ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన మానవ గొలుసు విజయవంతమైంది. మండలంలోని వెలుగోడు, వేల్పనూర్, రేడగూడూరు ముస్లిం సోదరులు సోదరీమణులు వేలాదిగా ఈ మానవ గొలుసు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. ఈ ర్యాలీ మదీనా సెంటర్ నుండి ఆత్మకూరు రోడ్డుకు పెట్రోల్ బంక్ వరకు, నంద్యాల రోడ్డు వైపు బస్ స్టేషన్ వరకు పాతబస్తీ మెయిన్ రోడ్డు కు డాక్టర్ శివరామిరెడ్డి వైద్యశాల వరకు, రోడ్డుకు ఒకవైపు మహిళలు, మరోవైపు పురుషులు, యువకులు జాతీయ జెండాలను, నల్లజెండాలను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందరరేగా మైనార్టీ జేఏసీ కో-కన్వినర్లు, నాయకులు మౌలానా మహబూబ్ రహమాన్, మౌలానా జాకీర్, ఇలియాస్ ఖాన్, టైలర్ సయ్యద్, మొహమ్మద్ ఖాన్, సాబీర్ హుసేన్, హఫీజ్ షఫీ, హుసేన్, లాయర్ సిద్దిక్ అహ్మద్, అంజుమన్ కమిటి అధ్యక్షులు మోమిన్ రసూల్, సెక్రెటరీ ముల్లా షబ్బీర్ అహ్మద్, డాక్టర్ జాకీర్ హుసేన్, మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు నుండి ఉన్న వక్స్ బోర్డ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ముస్లిం సమాజాన్ని హాని తలపెట్టి విధంగా సవరణ చేయడం అన్యాయం అన్నారు.వక్స్ బోర్డు స్వయం ప్రతిపత్తిని కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణ చట్టాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సవరణ చట్టం వక్స్ ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణను పెంచే విధంగా ,ఇది ముస్లిం హక్కులకు భంగం కల్పించే విధంగా ఉందన్నారు. సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుపోతే తమ పోరాటాన్ని మరింత ఉధ ృతం చేస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముస్లిం మహిళలు వేలాదిగా రోడ్డుపైకి వచ్చి నిరసన తెలపడం ఈ పోరాటానికి శుభసూచకమని వారన్నారు. నిరసన కార్యక్రమంలో వేలాదిగా ముస్లిం మహిళలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# 256 మంది యోగా మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ






**కర్నూలు పల్లె వెలుగు**....మాస్టర్ ట్రైనర్స్ కి రెండు రోజులు శిక్షణ లో భాగంగా రెండవ రోజు 256 మంది మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగిందని జిల్లా విద్యా శాఖ అధికారి, సెట్కూరు సీఈఓ తెలిపారు.. ఆదివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర -2025, యోగ సాధన మరియు అవగాహన మాసోత్సవం సందరరేగా మాస్టర్ ట్రైనర్స్ కు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు.. జిల్లా విద్యా శాఖ అధికారి, సెట్కూరు సీఈఓ మాట్లాడుతూ మండల స్థాయి లోని ట్రైనర్స్ కు ట్రైనింగ్ ఇచ్చేందుకు గాను ఇండోర్ స్టేడియం, అవుట్ డోర్ స్టేడియం నందు 256 మంది మాస్టర్ ట్రైనర్స్ కు రెండు రోజులపాటు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ఆదివారం ఉదయం మురాజి దేశాయ్ నేషనల్ యూనిస్టిట్యూట్ ఆఫ్ యోగ వారు ప్రత్యక్ష ప్రసారం ద్వారా మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణను ఇచ్చారన్నారు.. నగరంలోని అవుట్ డోర్ స్టేడియం లో మాస్టర్ ట్రైనర్స్ కు ఇండోర్ స్టేడియం లో మహిళా మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు.

ఈ మాస్టర్ ట్రైనర్స్ రెండు రోజుల్లో పూర్తిగా యోగా నేర్చుకుని మండల స్థాయిలో గుర్తింపు పొందిన ట్రైనర్స్ కు ఈనెల 27వ తారీకు నుండి 31 వ తారీకు వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్స్ అందరూ యోగాలోని ప్రాణాయణము, యోగా ఆసనాలు చేసేటప్పుడు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు, ఏ ఆసనం వేస్తే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి, అనే విషయాలన్నింటి ని అవగాహన చేసుకుని యోగ నేర్చుకోవాలన్నారు... యోగ క్యాంపెయిన్ ముందుకు తీసుకొని వెళ్లవలసిన బాధ్యత మాస్టర్ ట్రైనర్స్ పై ఉందన్నారు.. కార్యక్రమంలో డీఈఓ శామ్యూల్ పాల్, సె ట్కూర్ సీఈవో వేణుగోపాల్, డి ఎస్ డి ఓ భూపతి రావు, ఆయుష్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు,రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, మెడికల్ ఆఫీసర్స్ ప్రసాద్, యోగాచార్యులు విజయ్ కుమార్,ముని స్వామి, పాల్గొన్నారు..

# అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్ఎంపి వైద్యుడుని పరామర్శించిన..మండల ఆర్ఎంపీ వైద్యులు.



**పల్లె వెలుగు గడివేముల** గడివేముల మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో గత 30 సంవత్సరాలుగా ప్రజలకు ప్రథమ చికిత్స సేవలు అందిస్తున్న ప్రాథమిక వైద్యులు చెన్నయ్య గతంలో ఆర్ఎంపీడబ్ల్యూఏ సభ్యులుగా ఉంటూ రెడ్ క్రాస్ నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో చురుకుగ్గా పాల్గొంటూ ప్రస్తుతం గడివేముల మండలం ఆర్ఎంపిడబ్ల్యూఏ యూనియన్ ట్రెజరర్ గా పనిచేస్తున్న చెన్నయ్య గత మూడు నెలల నుండి హార్ట్ స్ట్రోక్ కు గురై 2 స్టంట్ లు వేయించుకొని మంచానికే పరిమితం కావడంతో బీపీ,షుగర్ లెవెల్స్ పెరిగి కంటి చూపు దెబ్బతినడంతో మంచానికే పరిమితం కావడంతో గడివేముల మండల ఆర్ఎంపిడబ్ల్యూ యూనియన్ అధ్యక్షులు వి.వి. క ృష?య్య,సెక్రెటరీ వెంకటేశ్వర్లు,ప్రథమ చికిత్స వైద్యులు సుబ్బరాయుడు,అనంత కుమార్,గౌరవాధ్యక్షులు ఇందిరా వరదాచార్యులు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ బాబు,కళా మెడికల్ షాప్ రాజేష్ లు చెన్నయ్య ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు.

# ప్రశాంతంగా ముగిసిన యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష





## 10,381 మంది అభ్యర్థులకు గాను పేపర్-1కు 5,716 మంది, పేపర్-2కు 5,665 మంది హాజరు.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 25 పల్లె వెలుగు** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. 10,381 మంది అభ్యర్థులకుగాను గాను ఉదయం పేపర్-1కు 5,716 (55.1 శాతం) మంది, మధ్యాహ్నం పేపర్-2కు 5,665 (54.6 శాతం) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలలో ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా పరీక్ష నిర్వహణను పర్యవేక్షించామన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి లోకల్ ఇన్స్పెక్టింగ్ కమ్ లైజన్ ఆఫీసర్, రూట్ అధికారులు, సూపర్వైజర్లు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా సిబ్బంది తదితరులు సమన్వయంతో పనిచేసిపరీక్షను విజయవంతంగా నిర్వహించారన్నారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా సక్రమంగా ప్రశాంతంగా ప్రిలిమినరి పరీక్ష నిర్వహించిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపారు. విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరిశీలించారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.

# మాజీ మంత్రి కాకాని అరెస్ట్



**నెల్లూరు చీఫ్ బ్యూరో మే 25 పల్లె వెలుగు** మైనింగ్ కేసులో వైసిపి మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్ట్. బెంగళూరులో ఉన్నట్టు పొదలకూరు పోలీసులకు సమాచారం రావడం తో బెంగుళూరు వెళ్ళి అరెస్ట్ చేసిన పోలీసులు. అరెస్టు చేసి పోదలకూరు పోలీస్ స్టేషన్ కు తీసుకు వస్తున్నట్లు సమాచారం..

# ఒకప్పుడు ఇది ఊహకు మాత్రమే పరిమితమైన విషయం: ఆనంద్ మహీంద్రా

భారతదేశం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడంపై ప్రముఖ వ్యాపారవేత్త, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జపాన్‌ను భారత్ అధిగమించడం అనేది ఒకప్పుడు ఊహకు మాత్రమే పరిమితమైన విషయం అని, ఇప్పుడు అది వాస్తవరూపం దాల్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఘనతను సాధించడం వెనుక లక్షలాది భారతీయుల ప్రతిభ, ఆశయం, క ృషి ఉన్నాయని కొనియాడారు. తాను బిజినెస్ స్కూల్‌లో చదువుతున్న రోజుల్లో, జీడీపీలో భారత్ జపాన్‌ను అధిగమిస్తుందనే ఆలోచన ఒక సుదూర స్వప్నంలా, దాదాపు అసాధ్యమైన కోరికలా అనిపించేదని ఆనంద్ మహీంద్రా గుర్తుచేసుకున్నారు. "కానీ ఈ రోజు, ఆ మైలురాయి ఇకపై సిద్ధాంతపరమైనది కాదు... మనం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం" అని ఆయన తెలిపారు. ఇది చిన్న విజయం కాదని, జపాన్ చాలా కాలంగా ఆర్థిక దిగ్గజంగా, అద్భుతమైన ఉత్పాదకత, స్థితిస్థాపకత కలిగిన దేశంగా పేరుగాంచిందని వివరించారు. అలాంటి దేశాన్ని మనం అధిగమించడం వివిధ రంగాలు, తరాలు, ప్రాంతాలకు చెందిన లక్షలాది భారతీయుల అంకితభావానికి నిదర్శనమని ప్రశంసించారు. అయితే, ఈ విజయాన్ని మనం వేడుకగా జరుపుకుంటున్నప్పటికీ, ఇది చాలదన్న కసితోనే ఉండాలని ఆనంద్ మహీంద్రా సూచించారు. "ఎందుకంటే భారతదేశం తదుపరి ఘనత జర్మనీని అధిగమించడం కాదు, తలసరి జీడీపీలో వ ృద్ధి సాధించడం" అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశం నిరంతరం అభివ ృద్ధి చెందాలంటే పాలన, మౌలిక సదుపాయాలు, తయారీ రంగం, విద్య, మూలధన లభ్యత వంటి కీలక రంగాల్లో నిరంతర ఆర్థిక సంస్కరణలు అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

# తెలుగుదేశం కార్యకర్తలకి సభ్యత్వం కార్డులు పంపిణీ

## ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్రి దావీదు

**నందవరం పల్లె వెలుగు మే 25** నందవరం మండలంలో హాలహర్వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు 47 బూత్ 48 బూత్ నో తెలుగుదేశం సభ్యత్వం కార్డ్స్ పంపిణీ చేశారు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు దావీద్. బూత్ కన్వీనర్ కిష్టఫర్ ,టిడిపి కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు








# ఉద్యోగులూ యోగామార్గంతో ఒత్తిడిని జయించండి

**- యోగాచరణతో రోజువారీ పనిలో అదుతే ఫలితాలు**

**- యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పడంలో ఉద్యోగ సంఘాలు కీలకపాత్ర పోషించాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 25 పల్లె వెలుగు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో, రోజువారీ ఉద్యోగ బాధ్యతల్లో పని ఒత్తిడి ఎదురవడం సహజమని.. అలాంటి ఒత్తిడిని జయించి, మంచి ఫలితాలు సాధించేందుకు యోగా ఉన్నత మార్గమని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగాచరణకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా ఆయుష్ శాఖ, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డు శారదా కళాశాల వద్ద జరిగిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ ఎన్జీవో, ఐకాస నేతలు, ఉద్యోగులతో కలిసి పాల్గొని యోగాసనాలు వేశారు.

అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాసోత్సవాల అయిదో రోజు, థీమ్ యోగా రెండో రోజున ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో యోగా కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని.. ఉద్యోగ సంఘాల నేతలు తమ తమ పరిధిలోని ఉద్యోగులకు యోగా విశిష్టత గురించి వివరించి, జీవితాంతం ప్రతిరోజూ యోగాను ఆచరించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో యోగాను ఆచరించేలా చూడాలన్నారు. యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ద ృఢమవుతుందని, దీనివల్ల సరైన సమయంలో సరైన నిర?యాలు తీసుకోగల సామర్థ్యం వంటివి సొంతమవుతాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను నేర్పేందుకు వీలుగా యోగాంధ్ర కార్యక్రమాలు చేపడుతున్నామని, వీటిలో ఉద్యోగులు కీలక భాగస్వాములై విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. యోగా, ధ్యానం.. భారతీయ ఘన వారసత్వ సంపద: ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ యోగా, ధ్యానం అనేవి మన భారతీయ ఘన వారసత్వ సంపద అని, వాటిని నేడు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు ఆచరిస్తున్నాయని, మనం కూడా దైనందిన జీవితంలో యోగా, ధ్యానాన్ని భాగం చేసుకొని ముందడుగు వేయాలని ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల ముందు నుంచి ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. జిల్లాలో గౌరవ కలెక్టర్ గారి సారథ్యంలో ప్రత్యేకంగా రోజూ థీమ్ ఆధారిత కార్యక్రమాలు నిర్వహిస్తుండటం, వాటిలో తాము కూడా భాగస్వాములవుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఒత్తిడిని జయించేందుకు యోగా, ధ్యానం అనేవి గొప్ప మార్గాలని శతాబ్దాల కిందటే రుజువైందని, ఈ సంపదను భావితరాలకు అందించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఏపీ ఎన్జీజీవో, ఐకాస క ృషిచేయడం జరుగుతుందని తెలిపారు. పేద విద్యార్థులకు ఆర్టిస్టిక్ యోగాలో శిక్షణ ఇస్తూ, యోగాకు గుర్తింపు తెచ్చేందుకు క ృషిచేస్తున్న ట్రైనర్ బి.శిరీష మున్ముందు ఇదేవిధమైన కార్యక్రమాలను నిర్వహించేందుకు వీలుగా రూ. 10 వేలు తక్షణ సహాయంగా ప్రకటిస్తున్నట్లు విద్యాసాగర్ తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో జిల్లా కార్యవర్గ అధ్యక్షులు డి.సత్యనారాయణ, సహాధ్యక్షులు వీవీ ప్రసాద్, కార్యదర్శి పి.రమేష్, నగర శాఖ అధ్యక్షుడు సీవీఆర్ ప్రసాద్, కార్యదర్శి షేక్ నజీరుద్దీన్, యోగాంధ్ర నోడల్ అధికారి, డీఎంహెచ్వో డా.ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కడప మహానాడుకు 44 మంది కార్యకర్తలు సైకిల్ యాత్ర





పెనుగొండ చీఫ్ బ్యూరో మే 25 పల్లె వెలుగు రాయలసీమ వేదికగా తెలుగుదేశం పార్టీ పండుగ లాంటి 44 మహానాడు కడపలో జరుగుతున్న సందర్భంగా మహానాడు ను విజయవంతం చేయాలని కోరుకుంటూ పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం తరుపున,44 మంది తెలుగుదేశం పార్టీ యువత రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆధ్వర్యం లో పెనుకొండ నుండి కడప కు సైకిల్ మీదుగా బయలు దేరారు. ఈ సందర్భంగా పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పెనుకొండ వై జంక్షన్ వరకు స్వయంగా మంత్రి సవిత సైకిల్ తొక్కి వారికి సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# బలిజ సంఘం నుండి పూజారి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం



రుద్రవరం ప్రతినిధి మే 25 (పల్లె వెలుగు : ఈ నెల 2వ తేదీ రాత్రి రుద్రవరం గ్రామంలో నివసిస్తున్న పూజారి రామడుగు కౌశి విశ్వనాథ శర్మ ఇంట్లో జరిగిన భారీ అగ్నిప్రమాదం వల్ల గ ృహోపకరణాలు మరియు ఆస్తి నష్టం సంభవించింది. ఈ దురెటనపై స్పందించిన బలిజ సంఘం పెద్దలు, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. సంఘం సభ్యుల సహకారంతో మొత్తం రూ. 1,10,116/- ఆర్థిక సహాయంగా సమీకరించి ఆదివారం నాడు పూజారి కుటుంబానికి అందజేశారు. ఈ సహాయ కార్యక్రమంలో సంఘం సభ్యులు పోలా గురుమూర్తి, కొల్లం పుల్లయ్య, ఏరువ క ృష?మూర్తి, కొల్లం బాలుడు, కొల్లం ఈశ్వరయ్య, బండల శీను, రుద్దిరెడ్డి నరసింహ, వరద దస్తగిరి, శెట్టి పెద్దయ్య, గూడూరు తిరుపతయ్య, పోల్దాసు చిన్న కొండయ్య, పోల్దాసు వెంకటసుబ్బయ్య మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాలు కష్టపడిన వాళ్ళకే టీడీపీ ఇంచార్జి ఇవ్వాలి



సిద్ధవటం పల్లె వెలుగు మే 25 రాజంపేటలో గత ఐదు సంవత్సరాలు ఎవరైతే కష్టపడ్డారో వాళ్ళకే రాజంపేట టీడీపీ ఇంచార్జి ఇవ్వాలని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం నాయకులుపేర్కొన్నారు. సిద్ధవటం మండలం బాకరాపేటలో రాజంపేట పార్లమెంట్ %ఙూ% ఉపాధ్యక్షుడు, ఒంటిమిట్ట క్లస్టర్ ఇంచార్జి పుత్తా రామచంద్రయ్య స్వగ ృహంలో ఆదివారం సాయంత్రం రాజంపేట నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలు కష్టపడిన తెలుగుదేశం నాయకులు, బత్యాల చెంగలరాయుడు అభిమానుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం రాజంపేటలో ఉన్న గందరగోళ పరిస్థితి ఎప్పుడు లేదని దానికి కారణం గత ఐదు సంవత్సరాలు రాత్రి, పగలు కష్టపడిన బాత్యాలకు టికెట్ ఇవ్వకపోవడమే అని పలువురు పేర్కొన్నారు. రాష్ట్రమంతా గెలిచినా కచ్చితంగా గెలిచే రాజంపేట ఓడిపోవడం దురద ృష్టమని అన్నారు. అధికారం వచ్చినా కూడా ఉపయోగం లేకుండా పోయిందని ఎన్నికల ముందు వచ్చిన వైసీపీ నాయకుల పెత్తనం వల్ల నిజమైన తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేసారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన సుగవాసి సుబ్రమణ్యం తిరిగి రాయచోటికి వెళ్లిపోయారు కాబట్టి చివరి నిమిషంలో టికెట్ చేజారిన బాత్యాలకు ఇంచార్జి ఇవ్వాలని, ఆయనకు ఇంచార్జి ఇస్తే పార్టీ రాజంపేట్లో తిరిగి బలపడుతుందని శాశ్వత ఇంచార్జి బాధ్యాతలు బత్యాల చెంగలరాయుడుకు ఇవ్వాలని పలువురు అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు. బాత్యాలకు ఇవ్వని పక్షంలో ఎవరికి ఇచ్చినా అభ్యంతరం లేదని అయితే ఆ వ్యక్తి ఐదు సంవత్సరాలు అన్ని పార్టీ కార్యక్రమాలు చేసుండాలని, బాధుడే బాధుడు, ఇదేమి ఖర్మ, భవిష్యత్తు గారంటీ, ఓటర్ వెరిఫికేషన్, చంద్రబాబు అరెస్ట్ అయినప్పుడు దీక్షలు, జిల్లా ఉద్యమం, ఇసుక నిరసన, అన్న కాంటీన్ నిరసన, ర్యాలీలు ఇంకా చాలా కార్యక్రమాలు చేసుండాలని, ఇవన్నీ చేసిన వ్యక్తికే రాజంపేట టీడీపీ ఇంచార్జి ఇవ్వాలని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గొల్ల మారనపల్లి లో గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల





అమరాపురం పల్లె వెలుగు మే 25: మండల పరిధిలోని గొల్ల మారనపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త చిక్కన్న గ ృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మడకశిర ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యల గురించి ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం పంచాయతీ పరిధిలో ఎటువంటి ఇబ్బందులు డ్రైనేజి సమస్య, త్రాగునీటి సమస్య, విద్యుత్తు లైట్ల, సమస్య ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్థానిక నాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, పంచాయతీ అధ్యక్షులు తిప్పజ్జ, గొల్ల మర్నపల్లి రామచంద్రప్ప, క్లస్టర్ ఇంచార్జ్ క ృష?మూర్తి, మీసాల రామచంద్రప్ప, మట్టి తిమ్మన్న, మాజీ ఎంపిటిసి శివకుమార్, యూనిట్ ఇంచార్జ్ క ృష?ప్ప, నింగె గౌడ్, టెంపర్ రంగస్వామి, చిక్కన్న, మార్కెట్ డైరెక్టర్ రత్నశ్రీ, మాజీ సర్పంచ్ కుమారస్వామి, బూతు ఇంచార్జ్ భరత్, పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ కర్రి గౌడ్, గౌడ రంగప్ప, డీలర్ తిరుమల గౌడ్, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు నుండి కోసిగి వెళ్లే ప్రధాన రహదారికి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వలన పూర్తిగా దెబ్బతిన్న ఎమ్మిగనూరు - కోసిగి ప్రధాన రహదారి**

**సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 25 ఎమ్మిగనూరు నుండి కోసిగి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలు మయంతో అధ్వానంగా తయారైందని, తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు కోసిగి ప్రధాన రహదారికి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. ఆదివారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఎమ్మిగనూరు - కోసిగి రహదారి వద్ద స్థానిక గ్రామస్తులతో, వాహనదారులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి కోసిగి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంతో ఏర్పడి అద్వానంగా తయారైందని తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఈ రహదారిపై కమ్మలదిన్నె, మురివిణి,కోసిగి గ్రామానికి వెళ్లే వాహనదారులు తీవ్ర నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డుని నేటి వరకు మరమ్మత్తులు చేయించడంలో ఆర్ అండ్ బి అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. గ్రామాల నుండి ఈ రోడ్డుపై అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనంలో గర్భిణీ స్త్రీలు రావడానికి కూడా రెండు గంటల సమయం పడుతుంది అంటే రోడ్డు ఎంత దెబ్బతిని ఉన్నదని అధికారులు ,ప్రజా ప్రతినిధులు ఆలోచించాలని తెలిపారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఉన్నతాధికారులు రోడ్డుపై ద ృష్టి సారించి వెంటనే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు బాలరాజు,బాబు, గ్రామస్తులు, వాహనదారులు పాల్గొన్నారు.




# పోలీస్ కానిస్టేబుల్ మృతి పట్ల ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాళి





ఆళ్లగడ్డ ప్రతినిధి మే 25 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పోలీస్ కానిస్టేబుల్ సాత్రి శేఖర్ ఆకస్మికంగా మ ృతి చెందడం పట్ల ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దిగ్గ్రాంతి వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్ళి కానిస్టేబుల్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కానిస్టేబుల్ సాత్రి శేఖర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని.ప్రభుత్వం నుంచి అందవలసిన బెనిఫిట్స్ అన్ని వారికి అందేలా క ృషి చేస్తానని బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అలాగే కుటుంబ సభ్యులను ఓదార్చారు. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్ ) 1100 మీకోసం కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేసుకొనుటకు, వివరాలు తెలుసు కొనవచ్చును.

**సోమవారం నిర్వహించే ప్రజాఫిర్యాదుల స్వీకరణ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కార్యాలయం, మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలో ఫిర్యాదులు స్వీకరిస్తారు**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఐ.ఎ.ఎస్**

భీమవరం చీఫ్ బ్యూరో , మే 25: పల్లె వెలుగు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) 26.5.2025 సోమవారం జిల్లా స్థాయితో పాటు మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్., ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. అదే విధంగా అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును

అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇనార్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కూడా తెలిపారు



# పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించండి





## మున్సిపాలిటీ, కార్పొరేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ సమీక్ష సమావేశం

**వైయస్సార్ కడప జిల్లా చీఫ్ బ్యూరో , మే 25: పల్లె వెలుగు** పత్రికమున్సిపాలిటీల పరిధిలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు.ఆదివారం స్థానిక కలెక్టరేట్ లోని వీసీ హాల్లో ఇంటి పన్నులు,పన్నుల డిమాండ్,అసెస్మెంట్, టౌన్ ప్లానింగ్ తదితర అంశాలపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ ఉమ్మడి జిల్లా మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీ అదితి సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ.... నగరపాలక సంస్థ,మున్సిపాలిటీల పరిధిలోని అన్ని విభాగాలు సమన్వయంతో పన్నుల వసూళ్లు కోసం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధానంగా ఆస్తి పన్ను వసూళ్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో క్షేత్రస్థాయికి వెళ్లాలన్నారు. ప్రతి వార్డుకు సంబంధించి క్లస్టర్ స్థాయిలో పన్నుల జాబితాను, దీరెకాలిక బకాయిల జాబితాను సిద్ధం చేసి, ప్రతిరోజూ డోర్ టు డోర్ వెళ్లాలన్నారు.వార్డు అడ్మిన్ కార్యదర్శులను సమన్వయం చేసుకొని పన్నులు వసూళ్ళు వేగవంతం చేయాలన్నారు. పన్నుల వసూళ్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే వాటర్ టాక్స్, అడ్వర్టైజ్మెంట్, ట్రేడ్ లైసెన్స్, షాప్ రెంట్లు, బిల్డింగ్ ఛార్జీల వసూళ్ల పైన సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు.ఇంకా అసెస్మెంట్ కానీ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర నిధులపై ఆధారపడకుండా మున్సిపాలిటీ ల పన్నులను ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా వసూలు చేయాలన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించాలంటే పన్నులు వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.రాష్ట్ర ఆదాయం పెరగాలంటే టౌన్ ప్లానింగ్, రియల్ ఎస్టేట్ అభివృధి చెందాలన్నారు. బయటి అధికారులతో బద్వేల్,కమలాపురం అండర్ అసెస్మెంట్ లపై సర్వే చేయించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ప్రధానంగా సాలిడ్ వేస్ట్, డ్రింకింగ్ వాటర్, డ్రైన్లు, రోడ్లు, పార్కులు స్మశానవాటికలు కమ్యూనిటీ హాల్లను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.2014 -19 లో భారతదేశంలో మొట్టమొదటిసారి టౌన్ ప్లానింగ్ లో ఆన్లైన్ విధానాన్ని అమలు చేశామన్నారు. వాటిని మరింత అభివృద్ధి చేసి మరో రెండు నెలల్లో ఆన్లైన్ విధానాన్ని తిరిగి అమలు చేస్తామన్నారు. అలాగే టౌన్ ప్లానింగ్ లో నియమ నిబంధనలను సడలించామన్నారు. అమరావతి నుంచి అధికారులను కూడా కడపకు నాలుగు రోజులు విజిట్ చేసి మున్సిపాలిటీ కార్పొరేషన్ లో సమస్యల ను పరిష్కరించే దిశగా ఆదేశాలు జారీ చేశామన్నారు.
మున్సిపాలిటీ,కార్పొరేషన్ లోని షార్ట్ ఫాల్స్ సమస్యలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. షార్ట్ ఫాల్స్ సమస్యలు పరిష్కారం అయితే రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుందన్నారు. కడప నగరంలో 387 షార్ట్ ఫాల్స్ సమస్యలపై టౌన్ ప్లానింగ్ అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిందని సంవత్సరం లోపల తొలగించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వాటికి త్వరలో టెండర్లు పిలిచి స్వఛ్ఆంధ్ర స్వఛ్భారత్ లో భాగంగా పనులను వేగవంతం చేస్తామన్నారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలో మాస్టర్ ప్లానింగ్ అంశాలలో అవకతవకలు జరిగాయని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామన్నారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసి డంపింగ్ యార్డు లేకుండా చేస్తామన్నారు. కడపలో కూడా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే సీవరేజ్ ప్లాంట్లను ఏర్పాటు చేసి వేస్ట్ లిక్విడ్ వాటర్ ను క్లీన్ చేసి నదిలోకి వదులుతామని తెలిపారు. గత ప్రభుత్వం స్వీపింగ్ మిషన్లను మూలన పడేసిందని రాబోవు రెండు సంవత్సరాలలో స్వఛ్ఆంధ్ర లో భాగంగా రూ 125 కోట్లతో నూతన స్లీపింగ్ మిషన్లను అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. డిట్కో ఇళ్లను హై క్వాలిటీ తో నిర్మిస్తే గత ప్రభుత్వం వాటిని విస్మరించిందని తిరిగి వాటిని పూర్తి చేస్తామని తెలిపారు. పంచాయతీ మున్సిపాలిటీలలో సి ఎం ఎఫ్ ఎస్ లోని 3 వేల కోట్లను గత ప్రభుత్వం దారి మళ్ళించిందని తిరిగి సి ఎఫ్ ఎం ఎస్ లో గ్రీన్ ఛానల్ అమలు చేసి మున్సిపాలిటీలను పంచాయతీలను అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని వాటన్నిటిని గాడిన పెడుతున్నామని తెలిపారు. ముందుగా మున్సిపాలిటీల ఆస్తి పన్నుల వసూళ్ళు,జనాభా వివరాలు, మునిసిపాలిటీ పన్నుల డిమాండ్ లు, మున్సిపాలిటీల వారిగా ఇప్పటివరకు పన్నులు ఎంత వసూలు చేసారు, ఇల్ల అసెస్మెంట్ వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో పబ్లిక్ అండ్ హెల్త్ సూపరిండెంట్ రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్ విశ్వనాథ్, టౌన్ ప్లానింగ్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ సంజీవ్ కుమార్,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,కడప మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, మున్సిపల్ కమిషనర్స్, టౌన్ ప్లానింగ్ అధికారులు,ఇతర అధికారులు హాజరయ్యారు.





# యోగాంధ్రలో మాస్టర్ ట్రైనర్ల పాత్ర: జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి





**భీమవరంబీ చీఫ్ బ్యూరో మే 25, పల్లె వెలుగు** యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయడంలో మాస్టర్ ట్రైనర్ల పాత్ర కీలకమని జిల్లా జాయింట్ కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా జాయింట్ కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ రోజు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగ ఢిల్లీ ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలో మాస్టర్ ట్రైనర్లకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించారు. విద్యాశాఖ, ఆయుష్శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమంలో మొదటి రోజు సుమారు 100 మంది మాస్టర్ ట్రైనర్స్‌కు యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. ఆదివారం కూడా ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జూన్ 21న అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని పురస్కరించుకుని సుమారు 200 మంది యోగా ట్రైనర్స్‌కు మెరుగైన శిక్షణ ఇచ్చి నెలరోజులపాటు వీరిద్వారా గ్రామ, వార్డు స్థాయిలోని ప్రజలందరికీ యోగా ప్రాధాన్యతను తెలియజేసేలా కార్యక్రమాలు రూపొందించారు. యోగ గురువులు ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు, బిహెచ్ఇ సత్యనారాయణ రాజు, పి ఎస్ డి భవాని మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ ఇచ్చారు. పలు రకాల యోగసనాలను ఎలావేయాలి, వాటి వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను క్లుప్తంగా వివరించారు. యోగాతో మెరుగైన జీవనానికి దోహదపడే విధంగా మాస్టర్ ట్రైనర్లకు యోగాసనాలపై మెలకువలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ ట్రైనర్లను ఉద్దేశించి జిల్లా జాయింట్ కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యోగా శిక్షణా శిబిరంలో చక్కగా యోగా శిక్షణ తీసుకొని, తదుపరి మండలాలలో యాభై మందికి శిక్షణ అందించాలని తెలిపారు. మండల స్థాయిలో శిక్షణ అందించుటకు మాస్టరు ట్రైనర్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో మాస్టర్ ట్రైనర్లు బాద్యత కీలకమని, మండలంలో శిక్షణ తీసుకున్న ట్రైనర్లు గ్రామాలలో కనీసం యాభైమందికి తక్కువ కాకుండా యోగా నేర్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరు యోగాంధ్ర యాప్ నందు నమోదు కావాలని, అదేవిధంగా ప్రజలు పెద్దఎత్తున యాప్ లో రిజిస్ట్రేషను చేసుకొని, ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేసేవిధంగా అవగాహన, ప్రచారం కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరు యోగా చేసేవిధంగా ప్రోత్సహించాలని, యోగాతో ఆరోగ్యం వస్తుందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా టూరిజం శాఖ అధికారి ఎ.అప్పారావు, డి ఎస్ డి ఓ రాజేష్, జిల్లా ఆయుష్ శాఖ సిబ్బంది, మాస్టరు ట్రైనర్లు, యోగా సంస్థల అబ్యాసకులు, తదితరులు పాల్గొన్నారు.





# "తప్పిపోయిన పిల్లల దినోత్సవం:"




**కడప చీఫ్ బ్యూరో మే 25 పల్లె వెలుగు** మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఇంచార్జ్ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప ఎల్ వెంకటేశ్వరరావు మరియు సి.ఆసిఫా సుల్తానా, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్, ఇంచార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు "తప్పిపోయిన పిల్లల దినోత్సవం" సందర్భంగా ప్రభుత్వ బాలుర వసతి గృహం నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 1979, మే 25న న్యూయార్క్ లో పాఠశాలకు వెళుతున్న ఆరేళ్ల పిల్లవాడైన ఎటాన్ పాట్జ్ అదృశ్యమయ్యాడు. ఎప్పటికీ చేధించలేని మిస్టరీగా ఆ కేసు మిగిలిపోయింది. 1983లో యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ మే 25ను ఎటాన్ పాట్జ్ జ్ఞాపకార్థంగా జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవంగా ప్రకటించాడు. 2001, మే 25న మొట్టమొదటిసారిగా ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. తప్పిపోయిన పిల్లల, అపహరణకు గురైన పిల్లల గురించి ప్రజల్లో అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. 2001 నుండి 6 ఖండాల్లోని 20కి పైగా దేశాల్లో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. 1998లో యున్కెటెడ్ స్టేట్స్ లో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లోయిటెడ్ చిల్డ్రన్ (ఐసీఎంఈసీ) అనే సంస్థ ప్రారంభించారు. పిల్లల అపహరణ, పిల్లలపై లైంగిక వేధింపులు, పిల్లల దోపిడి లేకుండా ప్రపంచాన్ని సురక్షితమైన ప్రదేశంగా మార్చడానికి పనిచేస్తున్న లాభాపేక్షలేని సంస్థ ఇది.అల్బేనియా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బెలారస్, బెల్జియం, బ్రెజిల్, కెనడా, చిలీ, కోస్టారీకా, ఈక్వడార్, జర్మనీ, గ్రీస్, గౌతమాలా, ఐర్లాండ్, ఇటలీ, జమైకా, లుధియానా, మెక్సికో, నెదర్లాండ్స్, పోలాండ్, పోర్చుగల్, రష్యా, సెర్బియా, దక్షిణ కొరియా, స్పెయిన్, తైవాన్, యున్కెటెడ్ కింగ్‌డమ్, యున్కెటెడ్ స్టేట్స్ వంటి 29 దేశాలు ఈ ఐసీఎంఈసీ పరిధిలో పనిచేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పిల్లల అపహరణ సమస్యను గుర్తించడానికి, పిల్లలను సంరక్షణకు తీసుకోవలసిన కొన్ని చర్యల గురించి తల్లిదండ్రులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేలా ఐసీఎంఈసీ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. తప్పిపోయిన పిల్లల దినోత్సవం 2025 థీమ్: "తప్పిపోయిన మా పిల్లలను ఇంటికి తీసుకురావడం." చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024 వివరించారు, విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి మొదలగు అంశాలను వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్లు ప్రవీణ్ కుమార్ మరియు రవితేజ, మెడికల్ ఆఫీసర్ జె లక్ష్మి, సిబ్బంది మరియు పిల్లలు పాల్గొన్నారు.

# పల్లకీ ఉత్సవం





**శ్రీశైలం 25 పల్లె వెలుగు )** రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర?మి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 25 పల్లె వెలుగు** ఈ నెల 26 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మే 26 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.

గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# గ్రామ పెత్తందారి కుట్రలతో పేద మహిళా రైతులకు అన్యాయం.

**వ్యాపారస్తుడు రైతులను మోసం చేస్తే అతని ఆస్తులను వేలంలో కొన్న రైతులు.**

**వేలం వేసినప్పుడు, పేద మహిళా రైతులకు కొనుగోలు చేసినప్పుడు అడ్డు చెప్పని ఎండోమెంట్ అధికారులు.**

**సర్వే నంబర్ 343-1, 6:18 సెంట్లు ఎండోమెంట్ భూమిగా చిత్రీకరించేందుకు రాజకీయ కుట్రలు.**

**గ్రామంలో 96 మంది వేలం వేసిన పాటలో భూమిని కొనుగోలు చేసిన బీసీ మహిళా రైతులు.**

**దేవాదాయ శాఖకు సంబంధించినది కాదని సమాచార హక్కు చట్టంలో తెలిపిన అధికారులు.**

**అన్యాయంగా దేవాదాయ శాఖ భూమిని వేలాన్ని నిర్వహిస్తే అడ్డుకుంటాం:సీపీఐ, సిపిఎం.**

నందికొట్కూరు మే 25 ( పల్లె వెలుగు ) కొణిదెల గ్రామ నివాసి అయిన వ్యాపారస్తుడు గుత్త లక్ష్మీనారాయణ గ్రామ చుట్టుపక్కల గ్రామాల్లోని వందలాది మంది రైతులు నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి నగదు చెల్లించకుండా పరారీలో ఉండడంతో దిక్కుతోచని స్థితిలో బాధిత రైతులంతా కలిసి గ్రామంలో అతని ఆస్తులను బహిరంగ వేలంపాట నిర్వహించుకున్న ఘటన గత కొన్ని సంవత్సరాలు కింద జరిగిందని, గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ఎండోమెంట్ భూములకు సంబంధించి అధికారులు వేలంపాటలు నిర్వహించిన ఆ భూమి దేవాదాయ శాఖకు సంబంధించినది కాకపోవడంతో వేలంపాటలు వేయలేదని విషయాన్ని గుర్తుంచుకోవాలని కానీ నేడు కుట్రపూరితంగా గ్రామానికి చెందిన కొందరు మరల ఆ భూమి ఎండోమెంట్లో చేర్చాలని, కుట్ర దారులతో అధికారులకు కొమ్ముకై వేలం వేయాలని చూడడం బడుగు మహిళా రైతులకు అన్యాయం చేయడమేనని వారికి అన్యాయం జరుగుతే వారి పక్షాన వామపక్ష పార్టీలు అండగా నిలబడి న్యాయం జరిగేంతవరకు సిపిఎం నాయకులు నాగేశ్వరరావు, మహిళా సంఘం నాయకురాలు రంగమ్మ, సిపిఐ నాయకులు శ్రీనివాసులు హెచ్చరించారు. ఆదివారం కొణిదల గ్రామానికి చెందిన సర్వే నంబర్ 343-1 లో ఆరు ఎకరాల 18 సెంట్లు కొనుగోలు చేసిన బాధిత రైతులతో సిపిఐ సిపిఎం నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు మాట్లాడుతూ కొణిదల గ్రామంలో వ్యాపారసుడు గుత్తా లక్ష్మయ్య / లక్ష్మీనారాయణ వివిధ గ్రామాలకు చెందిన రైతుల దాన్యం కొనుగోలు నగదు 3కోట్ల 40 లక్షలు ను చెల్లించక ఐపి పెట్టడం జరిగిందన్నారు.అదే గ్రామానికి చెందిన మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు వ్యాపారస్తుని ఆస్తులను వేలంగా నిర్వహించి పంచుకున్న విషయం అందరికి తెలుసు అన్నారు. వ్యాపారస్తుని ఆస్తుల వేలం పాట నిర్వహించగా నలభై లక్షల మాత్రమే రావడం జరిగిందన్నారు. దానిని బాధిత రైతులు పంచుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా వ్యాపారస్తుని సంబంధించిన భూమిని వేలంపాట వేయగా గ్రామానికి చెందిన బిసి మహిళా రైతులు బెస్త మల్లేశ్వరి, గోగుల లక్ష్మీదేవి వారి కుటుంబ సభ్యులు బెస్త రాజు, గొల్ల శేషన్న లు వేలంపాటలో పాల్గొని సర్వేనెంబర్ 343 -1 లో 6 ఎకరాల 18 సెంట్లు ప్రజలు మరియు రైతుల సమక్షంలో2018 లో కొనుగోలు చేయడం జరిగింది అన్నారు. అప్పటినుంచి వ్యవసాయ సాగుకు పనికిరాని ఆ భూమిని సుమారుగా 500 ట్రిప్పులు నల్ల మట్టిని తోలించి గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకోవడం జరుగుతుందన్నారు. సావు చేసుకుంటున్నా ఆ భూమిని తమ పేరు మీద ఎక్కించడానికి ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న నేటికీ వారికి సమస్య పరిష్కారం కాలేదని వారు వాపోయారు. దీనికి అంతటి కారణం గ్రామంలోనే కొందరు ఓరవలేని కుట్ర దారుల వల్ల వారి అజమయిసికి ఆటంకం కల్పించారన్న అక్కసుతో బడుగు మహిళా రైతుల కుటుంబాలను ఇబ్బందుల పాలు చేయడం విచారకరమన్నారు. కుట్ర దారులు అది ఎండోమెంట్ భూమి అని ఇబ్బందులు పెడుతుంటే బాదం మహిళా రైతు కుటుంబాలకు చెందిన రాజు, గొల్ల శేషన్న రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగి ఆ భూమి వివరాలను అడిగి తెలుసుకోగా దానికి సంబంధించిన ఆధారాలు, అది ఎండోమెంట్ భూమి కాదని దేవాదాయ శాఖ అధికారులు లిఖితపూర్వకంగా తెలపడం జరిగిందని వారు పేర్కొన్నారు. కానీ గ్రామానికి చెందిన కొందరి కుట్రల వల్ల మల్ల నేడు ఆ భూమి ఎండోమెంట్ భూమికి చెందినదని దాని వేలం వేయాలని దండోరా వేయించడం చూస్తే ఎండోమెంట్ అధికారులు పెత్తందారి కుట్రలు చేసే వ్యక్తులకు కొమ్ము కాస్తున్నారు అన్న విషయాన్ని స్పష్టంగా అర్థమవుతుందని దుయ్యబట్టారు. ఇలాంటి కుట్రపూరితమైన వ్యక్తులతో బీసీ కులానికి చెందిన బెస్త మల్లేశ్వరి, గోగుల లక్ష్మీదేవి మహిళా రైతులకు అన్యాయం జరిగేలా చూస్తే సహించేది లేదని, ఎండోమెంట్ భూమి కాదని చెప్పిన ఎండోమెంట్ అధికారులే ఇలా ప్రవర్తించడం సరికాదని పునర్ ఆలోచన చేసి బాధ్యతగా వివరించాలని వారికి తో పలికారు. కొందరి కుట్రపూరితమైన పెత్తందారి వ్యక్తులతో కుమ్మక్కై బెస్త మల్లేశ్వరి, గోగుల లక్ష్మీదేవి మహిళ రైతులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని అధికారులు తీరు ను ఎండబెడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పకీర్ సాహెబ్, మరియు రైతులు, సిపిఎం సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నూతన గృహప్రవేశం



తిరుపతి చీఫ్ బ్యూరో మే 25 పల్లె వెలుగు కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం, కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ దంపతులతో పాటు కార్యక్రమంలో, నాయకులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త ఇంట్లో పాలు పొంగించిన బ్రాహ్మణి మంత్రి లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి కొత్త ఇంట్లో పాలు పొంగించారు. ఈ సందర్భంగా, కుప్పం గృహ ప్రవేశానికి నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు వచ్చి తమ సొంతింటి పండుగలా పాల్గొనడం చాలా సంతోషాన్నిచ్చిందని బ్రాహ్మణి పేర్కొన్నారు. ఇంత మంది ఆత్మీయుల ఆశీర్వాదం అందుకోవడం నిజంగా అదృష్టం అని, వారి అభిమానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# జనసేన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**జనసేన పార్టీ సభ్యత్వం**
**జన సైనికులకు ధీమా**
**జనసేన తాలూకా అధికార ప్రతినిధి**
**ఇరిగెల. సూర్యనారాయణరెడ్డి**



ఆళ్లగడ్డ: ప్రతినిధి మే 25 పల్లె వెలుగు జనసేన పార్టీ సభ్యత్వం జన సైనికులకు వీర మహిళలకు వారి కుటుంబ సభ్యులకు ఒక ధిమగా ఉందని జనసేన పార్టీఆళ్లగడ్డ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఇరిగేల సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారథ్యంలో జనసేన పార్టీ ప్రవేశపెట్టిన బీమా సౌకర్యం కార్యకర్తలభద్రత కోసం ప్రవేశపెట్టారన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు 5200 మంది నమోదు చేసుకున్నారన్నారు. జనసేన సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం స్థాయిలో ఎక్కువ శాతం జనసేన సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రజలు స్వఛరేదంగా పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. జనసేన కార్యకర్తలకు ఏమైనా ప్రమాదవశాత్తు జరిగితే కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం రక్షణ ఉంటుందన్నారు. ఉయ్యాలవాడ మండలం పాంపల్లె గ్రామంలో ఇటీవల మట్టి మిద్దె కూలి ఆళ్లగడ్డ మండలం ఎస్ లింగందిన్నె గ్రామానికి చెందిన బండి యోనా అనే కార్యకర్త మృతి చెందిన విషయం తెలిసిందేనని.. వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు భీమా పరిహారం కోసం పార్టీ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి వివరించారు.

# జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ పక్కాగా అమలవ్వాలి

**జూన్ 15 నుంచి 30 వరకు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

ఏలూరు చీఫ్ బ్యూరో ,మే 25 పల్లె వెలుగు జిల్లాలో గిరిజనులకు ధర్తీ అబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభయాన్ - 2025 పథకం పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో ధర్తీ అబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభయాన్ - 2025 పథకం అమలు పై ఆదివారం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గిరిజనుల సాధికారత, ఆర్థిక, సామాజికాభివృద్ధికి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే ఈ కార్యక్రమం పై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించి, ఈ పథకాన్ని అర్హులైన ప్రతీ గిరిజనులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధికి అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, గిరిజనులకు రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులపై వారికి అవగాహన కలిగించేందుకు జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృత ప్రచార కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. గిరిజనులకు గృహాలు, గిరిజన ప్రాంతాలలో వారికి అవసరమైన మౌలిక సదుపాయాలైన రోడ్లు, త్రాగునీరు, తదితర సౌకర్యాల కల్పన వంటి సమస్యలపై వారి నుండి వినతులు తీసుకోవడం, గిరిజనులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం, గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్ మరియు జన్ ధన్ అకౌంట్లను తప్పనిసరిగా గిరిజనులకు అందించేలా గిరిజన సంక్షేమ శాఖ చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజనలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతీ కార్యక్రమం అర్హులైన ప్రతీ గిరిజనుడికి అందేలా కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు.



# జిల్లాలో భారీ వర్షాల నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

ఏలూరుచీఫ్ బ్యూరో,మే25:పల్లె వెలుగు మంగళ వారం27-05-25 నాటికి పశ్చిమమధ్య బంగాళా ఖాతం,ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనున్న నేపధ్యంలో రాష్ట్రంలో రానున్న నాలుగు రోజులు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల దృష్ట్యా జిల్లాలోని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అప్రమత్తం చేశారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.సోమవారం(26-05-25)ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం(27-05-25) జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని, గంటకి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ఈ దృష్ట్యా ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున హెూర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు. పిడుగులతో కూడిన వర్షాలు నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటి నుంచే ఉద్యానవన రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా రెవిన్యూ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. . ప్రతి మండలం ప్రధాన కేంద్రంలో, డివిజన్ ప్రధాన కేంద్రాలలో రెవెన్యూ సిబ్బంది 24%ఇ%7 అందుబాటులో ఉండాలని తెలిపారు, పకృతి వైపరీత్యాల వల్ల ఎలాంటి నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండి ముందస్తుగానే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.



# వామ్మో... డెవలపర్ ను బ్లాక్ మెయిల్ చేసిన ఏఐ మోడల్!

సాంకేతిక రంగంలో సంచలనం సృష్టిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఇప్పుడు తన సృష్టికర్తలనే భయపెట్టే స్థాయికి చేరుకుంటోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా, ఓ ప్రముఖ ఏఐ మోడల్ తన డెవలపర్‌నే బ్లాక్‌మెయిల్ చేసినట్లు ఆరోపణలు రావడం టెక్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. తనను పక్కన పెట్టి, మరింత ఆధునిక వెర్షన్‌ను తీసుకువస్తే, డెవలపర్ వ్యక్తిగత రహస్యాలను బయటపెడతానని సదరు ఏఐ హెచ్చరించినట్లు సమాచారం.

# యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి..

**ఏలూరు జిల్లా నుండి 8.30 లక్షల మంది రిజిస్టర్ కావాలి..**

**క్యూఆర్ కోడ్ లేదా వెబ్ సైట్ లింక్ ద్వారా ప్రతి ఒక్కరూ నమోదు కావాలి..**

**జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి..**

ఏలూరుచీఫ్ బ్యూరో,మే,25:పల్లె వెలుగు జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఏలూరు జిల్లా ప్రజలందరి భాగస్వామ్యం పెద్ద ఎత్తున కావాలని జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక జాయింట్ కలెక్టర్ బంగ్లా నుంచి యోగా ఆంధ్ర కార్యక్రమ నిర్వహణపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ టెలీకానారేన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 200 మంది మాస్టర్ ట్రైనీలకు శిక్షణ అందించారని, వీరు ప్రతి సచివాలయ పరిధిలో మరో 10 మంది ట్రైనీలకు శిక్షణ అందించే కార్యక్రమాన్ని చురుగ్గా చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. మండల స్థాయిలో 5,445 మంది యోగా ట్రైనీలను అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో యోగాంధ్ర పోటీలను నిర్వహించాలన్నారు. గ్రామ, వార్డుస్థాయిలో ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు మండల స్థాయిలో జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు, జిల్లాస్థాయిలో జూన్ 9 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించాలన్నారు. రంగవల్లుల పోటీలకు సంబంధించి ఐసిడిఎస్, విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆ విధంగా ఒక్కోక్క రంగంలో పోటీల నిర్వహణకు ఆయా శాఖల జిల్లా అధికారులను నియమించడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మరియు ఆయా శాఖల వారీగా ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మిగిలిన మున్సిపాలిటీల్లోయోగా స్ట్రీట్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదే విధంగా యోగాంధ్ర ప్రాధాన్యతను తెలిపే విధంగా జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా పాల్గొనేందుకు ప్రతి ఒక్కరూ క్యూ ఆర్ కోడ్ లేదా వెబ్ ద్వారా ప్రతి ఒక్కరూ నమోదు కావాలని సూచించారు. జిల్లాలో సుమారు 8 లక్షలమందిని రిజిస్ట్రేషన్ చేయాలని లక్ష్యంగా తీసుకోవడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముమ్మరం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జూన్ 21వ తేదీన మీ సమీపాన ఉన్న గ్రామ, వార్డుల ప్రాంతాలలో ఏర్పాటు చేసిన యోగా కేంద్రాల వద్ద పాల్గొనవచ్చునని స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా ప్రజలు భాగస్వామ్యం పెద్ద ఎత్తున కావాలనే ధ్యేయంతో క్యూ ఆర్ కోడ్ లేదా వెబ్ సైట్ ద్వారా ప్రతి ఒక్కరూ నమోదు కావాలని జిల్లా జాయింట్ కలెక్టరు తెలిపారు. ఇంటర్నేషనల్ యోగలో పాల్గొనేందుకు లింకు ద్వారా నమోదు కావాలని సూచించారు. ముందుగా పై లింక్ ఓపెన్ చేయాలని ,తదుపరి స్క్రీన్ లో కింద ఉన్న లాంచ్ క్లిక్ చేయాలని, తదుపరి స్క్రీన్ లో పైన ఉన్న రిజిస్టర్ క్లిక్ చేయాలన్నారు. తదుపరి స్క్రీన్ లో ఈ క్రింది వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని, చివరగా ఓటీపీతో కనార్మ్ చేయాలని వివరించారు. నమోదుకు మొబైల్ నెంబరు, ఆధార్ నెంబరు,పుట్టిన తేదీ, చిరునామాలను పొందుపరచాలని సూచించారు.




# రాజ్యాంగ బద్దంగా టౌన్ బ్యాంక్ ఎన్నికల ఎప్పుడు నిర్వహించిన సిద్ధం





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 25** గత టౌన్ బ్యాంకు చైర్మన్ కొమ్ము రాజశేఖర్ బినామీ పేర్లతో రుణాలు తీసుకున్నారు టౌన్ బ్యాంక్ చైర్మన్ ఉరుకుందయ్య శెట్టిని వయో వ ృద్దుడు అని హేళనగా మాట్లాడడం సరికాదు తాత్కాలికంగానే న్యాయ సలహాదారులను తీసుకున్నాం లోను తీసుకుని %చీూాా% ఐనా డైరెక్టర్స్ ఎవరు లేరు. మీరు నిరూపిస్తే రాజీనామాకి మేము సిద్ధం. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆశీర్వాదంతో నామినేటెడ్ పదవులు చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల గా నియమించడం జరిగిందన్నారు. తాము ఎన్నికల ఎప్పుడు వద్దనలేదని, రాజ్యాంగ బద్దంగా టౌన్ బ్యాంక్ ఎన్నికల నిర్వహించిన పోటీకి సిద్ధంగా ఉన్నామని బ్యాంకు చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి , వైస్ చైర్మన్ బందా నరసప్ప పేర్కొన్నారు. స్థానిక బ్యాంకులో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నరసప్ప మాట్లాడుతూ టౌన్ చైర్మన్ ఉరుకుందయ్య శెట్టి ని వయో వ ృద్దుడు అని హేళనగా మాట్లాడడం సరికాదన్నారు. గత 5 ఏళ్లుగా అనుభవం, నైతిక భాద్యతతో బ్యాంకు ను ముందుకు తీసుకువెళ్తున్న వ్యక్తిని వయో వ ృద్ధుడుగా మాట్లాడడం సోచనీయమన్నారు.(వయస్సు అనేది అనుభవానికి చిహ్నం) ఈ విషయాన్ని వైసిపి నాయకులు మర్చిపోయి మాట్లాడుతున్నారు. బ్యాంకు కు సంబందించిన ప్రజలు రుణాల విషయంలో ఇబ్బందులు పడుతున్న తరుణంలో లీగల్ ఒపీనియన్ కొరకు బ్యాంక్ నుంచి తాత్కాలికంగా తీసుకోవడం జరిగిందని, బ్యాంక్ ఇప్పటి వరకు న్యాయ సలహాదారులను లేరన్న విషయాన్నీ వైసీపీ నాయకులు గుర్తు పెట్టుకొని మాట్లాడాలన్నారు. గత టౌన్ బ్యాంకు చైర్మన్ కొమ్ము రాజశేఖర్ బినామీ పేర్లతో రుణాలు తీసుకున్నరని, బ్యాంకు ఉద్యోగులను వాడుకొని, బ్యాంకు ధనాన్ని ఎటువంటి సంతకాలు లేకుండా తీసుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్నీ తాము ముందుగానే పసిగట్టినట్లు వారి తెలుసుకొని ఈ విషయం బయటకు వస్తే వైసీపీ పార్టీకి ఎక్కడ మచ్చ వస్తుందోనని ముందుగానే మాపై వైసీపీ నాయకులు బురద జల్లుతున్నారని తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు. టౌన్ బ్యాంకు ధనాన్ని ఎవరూ దుర్వినియోగం చేస్తున్నారో త్వరలోనే చట్టం తన పని తాను చేసుకుని పోతుందని స్పష్టం చేశారు. లోన్ తీసుకొని %చీూాా% ఐనా డైరెక్టర్స్ ఎవరు లేరు. మీరు నిరూపిస్తే రాజీనామాకి మేము సిద్ధం అని అన్నారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# తాలూకా యాదవ సంఘం అధ్యక్షునిగా బండారు భాస్కర్ యాదవ్ ప్రమాణ స్వీకారం



**ఆళ్లగడ్డ ప్రతినిధిమే 25 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ సాయంకాలం గోకుల క ృష? దేవాలయము నందు రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు కుర్ర శ్రీనివాసులు మరియు ప్రధాన కార్యదర్శి వెంకటయ్య ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ కు చెందిన బండారు భాస్కర్ యాదవ్ ను తాలూకా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారాన్ని సేయించారు ఈ కార్యక్రమానికి యాదవ సంఘం సభ్యులు మరియు బంధుమిత్రులు మహిళామూర్తులు పాల్గొన్నారు, బండారు భాస్కర్ యాదవ్ మాట్లా డుతూ ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు యాదవ సంఘం అభివ ృద్ధి సంఘం సంక్షేమం కోసం అహర్నిశలు క ృషి చేస్తానని నూతన అధ్యక్షుడు బండారు భాస్కర్ యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో రామ ఆచారి క ృష?మాచారి, బాల్లీశ్వర్ రెడ్డి, కాంత రెడ్డి రామదండు పుల్లయ్య,ను శాలువతో మరియు పూలమాలతో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# రేషన్ డోర్ డెలివరీ రద్దు చంద్రబాబు ప్రభుత్వ తిరోగమన పాలనకు

# ఎండీయూ వ్యవస్థపై కుట్రలుకు నిదర్శనం

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 25** మీ రేషన్ మీరే తెచ్చుకోండి" అన్న దుర్మార్గ నిర?యం %--% గడపగడపకూ వెళ్ళే బియ్యం బండి నిలిపివేతపై తీవ్ర ఆవేదన బుట్టా రేణుక, మాజీ ఎంపీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మే 25న నియోజకవర్గానికి చెందిన అనేకమంది ఎండీయూ ఆపరేటర్లు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎంపీ బుట్టా రేణుక గారికి కలసి వారు వారి సమస్యలు, రేషన్ బియ్యాన్ని ఇంటి వద్దకు చేర్చే విధంగా గత ప్రభుత్వంలో విజయవంతంగా అమలైన డోర్ డెలివరీ విధానాన్ని అప్రతిష్ట కలిగించే విధంగా రద్దు చేయడాన్ని తెలియజేయడం జరిగింది. బుట్టా రేణుక మీడియతో మాట్లాడుతూ %--% "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు దగ్గరైన పాలనకు నాంది పలికింది. ఆ సంకేతంగా అందరికీ నాణ్యమైన బియ్యాన్ని గడపదాకా చేర్చే విధానాన్ని 'ఎండీయూ' వ్యవస్థ ద్వారా ప్రవేశపెట్టింది. ఇది దేశంలోనే ఏ రాష్ట్రం చేయని సాహసం. ఈ విధానాన్ని 8 రాష్ట్రాలు అధ్యయనం చేశాయి. కేంద్ర ప్రభుత్వం ప్రశంసించింది. కానీ, చంద్రబాబు నాయుడు నేత ృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని బలిపశువుగా మార్చింది. ప్రజల హక్కులను బలికిచ్చింది. ఈ విధానం ద్వారా లబ్ధిపొందిన లక్షలాది కుటుంబాలు ఇప్పుడు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నాయి," అన్నారు. రాష్ట్రంలోని 1.45 కోట్ల రేషన్ కార్డుదారుల్లో ఎక్కువ మంది రోజువారీ కూలీలు, చిన్నతరహా వ్యాపారులు. ఒక్క రోజుకు వారికి లభించే ఆదాయం సగటున రూ. 500గా లెక్కిస్తే, రేషన్ కోసం దూర దూరం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది నెలకు రూ.300%--%500 కోట్ల ఆదాయాన్ని మింగేస్తోంది. ఏడాదికి ఇది రూ.3,600 కోట్ల నుంచి రూ.6,000 కోట్ల నష్టానికి దారితీస్తోంది. ఇది పేద ప్రజల ఆదాయాన్ని పీకేస్తున్న చర్య, అని బుట్టా రేణుక విమర్శించారు. ఎండీయూ వ్యవస్థపై "అక్రమాలు జరిగాయని" కుతంత్రంగా నిందలు వేస్తున్న టీడీపీ ప్రభుత్వం, గతంలో చౌకధరల దుకాణాలపై జరిగిన అనేక అక్రమ నిల్వలు, దందాలపై ఒక్క మాట కూడా చెప్పకపోవడం విమర్శనీయమని ఆమె వ్యాఖ్యానించారు. "తక్కువ శాతం లోపాలను కారణంగా చూపి మొత్తం వ్యవస్థను నిర్వీర్యం చేయడం రాజకీయ కక్షపూరిత చర్య. ఇది లక్షలాది ఎండీయూ ఉద్యోగుల భవిష్యత్తును శూన్యంలోకి నెట్టడం. పేదల జీవితాలతో ఆడుకునే విధంగా ఈ నిర?యం తీసుకున్న కూటమి ప్రభుత్వాన్ని చరిత్ర ఎప్పటికి క్షమించదు," అని అన్నారు. ఎండీయూ ఆపరేటర్లు తమ కుటుంబాల ఆర్థిక స్థితిని గురించి గళమెత్తగా, ప్రభుత్వానికి కనీస విన్నపం చేసే అవకాశం కూడా ఇవ్వకుండా విధుల నుండి తప్పించడం నిర్బంధపు నిర?యం అని శ్రీమతి బుట్టా రేణుక మండిపడ్డారు. "రాష్ట్రం వ్యాప్తంగా వేలాది మంది డ్రైవర్లు, హెల్పర్లు, సాంకేతిక సిబ్బంది ఈ డోర్ డెలివరీ ద్వారా ఉపాధి పొందుతున్నారు. వాళ్ల జీవనాధారం ఒక్కసారిగా నిలిచిపోయింది. ప్రభుత్వం వెంటనే ఈ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వాయిదా



వేయకుండా మళ్లీ ఎండీయూ సేవలు పునరుద్ధరించాలని కోరుతున్నాం," అని ఆమె హితవు పలికారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం అనే భావన ఎప్పుడూ ఉండదని, గత పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అర్థంలేనివిగా తిప్పిపోసిన దురైటనలు ప్రజలకు గుర్తున్నాయని ఆమె గుర్తుచేశారు. "ఈసారి కూడా అదే పునరావ ృతం జరుగుతోంది. ప్రజలు నిజాన్ని తెలుసుకోవాలి. తాము పొందిన హక్కుల్ని తిరిగి పొందేందుకు మళ్లీ ఉద్యమించాలి. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం, గడపగడపకూ ఉన్న వారికి న్యాయం జరగాలన్న తపనతో నిలుస్తోంది. ప్రభుత్వ దుర్వినియోగాలను ఎండగట్టడమే కాక, నిరుద్యోగుల జీవితాలను రక్షించేందుకు మా పోరాటం కొనసాగుతుంది," అని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ పార్టీ రాష్ట్ర/జిల్లా/నియోజకవర్గ /పట్టణ/మండలాల విభాగాల సభ్యులు,మునిసిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,వార్డు ఇంచార్జులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ కానిస్టేబుల్ సాత్రి శేఖర్ మృతి



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 25, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ సబ్ డివిజన్ క్యూఆర్టీ టీంలో పనిచేస్తున్న పి సి నెంబర్ 3904, కానిస్టేబుల్ సాత్రి శేఖర్ చాగలమర్రి టోల్ ప్లాజా వద్ద నైట్ విధులు పూర్తిచేసుకుని ఆళ్లగడ్డకు వస్తూ ప్రమాదానికిగురై చికిత్స పొందుతూ మ ృతి చెందాడు. చాగలమర్రి టోల్ ప్లాజా వద్ద నైట్ ఇంచార్జి ఎస్ ఐ తో పాటు విధులు పూర్తి చేసుకొని ఆళ్లగడ్డ కు హైవే వెహికల్లో వస్తూ పట్టణ శివారులోని హైవే డాబా వద్ద టీ తాగిన అనంతరం ఆళ్లగడ్డ వైపు వెళ్తున్న బైక్ లో వెళ్తూ వెనుక వైపు నుండి పాల వాహనం తగలడం తో కానిస్టేబుల్ సాత్రి శేఖర్ తలకు బలమైన గాయం తగిలి అధిక రక్తస్రావం తో నంద్యాల ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మ ృతి చెందాడు. మ ృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాల వ్యాన్ ను, డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ సాత్రి శేఖర్ కుకన్నీటి వీడ్కోలు..








**ఆళ్లగడ్డ (చాగలమర్రి) మే 25 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలో ఆదివారం విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ సాత్రి శేఖర్ కు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం ఆయన స్వగ్రామమైన చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలోని స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆళ్లగడ్డ డిఎస్పి కొలికెపూడి ప్రమోద్, ప్రమోద్, రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి చాగలమర్రి ఎస్సై సురేష్ కోవెలకుంట్ల ఎస్సై మల్లికార్జున రెడ్డి కానిస్టేబుల్ శేఖర్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాలిలోకి తుపాకులను పేల్చి కన్నీటి వీడ్కోలు పలికారు. కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని డీఎస్పీ ప్రమోద్ కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

# కేరళలో దొరికిపోయిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి - రెండు నెలలుగా పోలీసులకు ముప్పుతిప్పలు క్వార్ట్జ్ అక్రమాల కేసులో పోలీసులు అదుపులో కాకాణి గోవర్ధన్‌రెడ్డి - సోమవారం ఉదయం నెల్లూరుకి తీసుకొచ్చే అవకాశం

**నెల్లూరు చీఫ్ బ్యూరో మే 25 పల్లె వెలుగు** క్వార్ట్జ్ అక్రమాల కేసులో మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగం తదితరాలపై పొదలకూరు పోలీసుస్టేషన్‌లో కాకాణిపై ఫిబ్రవరిలో కేసు నమోదైంది. గత కొంతకాలంగా పరారీలో ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కేరళలో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. సోమవారం ఉదయం నెల్లూరు తీసుకొచ్చే అవకాశముంది. వైఎస్సార్సీపీ హయాంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వరదాపురం సమీపంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి టన్నుల కొద్దీ క్వార్ట్జ్ ఖనిజాన్ని తవ్వి తరలించారు. దీనిపై మైనింగ్ అధికారి బాలాజీనాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఫిబ్రవరి 16వ తేదీన పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేశారు. అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు వినియోగించారని మైనింగ్ అధికారి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రశ్నించిన గిరిజనులను బెదిరించారని తెలిపారు. ఈ కేసులో నాలుగో నిందితుడిగా ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ముందస్తు బెయిలు పిటిషన్‌తో పాటు తనపై కేసును కొట్టేయాలంటూ హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ ఆయనకు ఊరట దక్కలేదు. ముందస్తు బెయిలు పిటిషన్ వేసినా కూడా ఎదురుదెబ్బే తగిలింది. దీంతో గత 2 నెలలుగా పరారీలో ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎట్టకేలకు కేరళలో ఏపీ పోలీసులకు చిక్కారు. గతంలో లుకౌట్? నోటీసులు: కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై గతంలో పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగంపై పోలీసుల విచారణకు కాకాణి హాజరు కాకపోవడంతో పోలీసులు ఇప్పటికే పలుమార్లు నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో కాకాణి దేశం విడిచి వెళ్లకుండా ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. అన్ని ఎయిర్‌పోర్టులు, సీపోర్టులకు సమాచారం సైతం ఇచ్చారు. దీంతో వేరేమార్గం లేక కేరళలో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. 3 సార్లు నోటీసులు ఇచ్చినా: మరోవైపు పోలీసులు మూడు సార్లు నోటీసులు ఇచ్చినా కాకాణి గోవర్ధన్‌రెడ్డి విచారణకు హాజరు కాలేదు. క్షాకాణి కోసం పోలీసు టీమ్?లు రంగంలోకి దిగి, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తదితర ప్రాంతాల్లో పోలీసులు ముమ్మరంగా గాలించారు. త్షాఝ్గా ఎట్టకేలకు కేరళలో పట్టుకున్నారు.



# వాల్మీకి బోయల అభివృద్ధి విద్యనభ్యసించడం ద్వారానే సాధ్యం

## వాల్మీకి బోయ ఉద్యోగుల సంఘం

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 25** ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రధాన పోస్టాఫీసుకు ఎదురుగా ఉన్న వాల్మీకి బోయ సంక్షేమ భవన్ ఆవరణలో వాల్మీకి బోయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2024-2025 విద్యా సంవత్సరంలొ విద్యనభ్యసించి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో వివిధ మండలాల స్థాయిలోనూ మరియు జిల్లా స్థాయిలోను ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాల్మీకి బోయ విద్యార్థిని,విద్యార్థులకు మహర్షి వాల్మీకి ప్రతిభ పురస్కారాలను అందజేసే కార్యక్రమం సీనియర్ ఉపాధ్యాయులైన ఉసేని అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది. ఈ ప్రతిభ పురస్కారాల కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యోగులైన బాల వెంకటేశ్వర్లు,డాక్టర్ మల్లన్న, వెంకట రాఘవన్,మాధవి, నాగమణి గార్లు మాట్లాడుతూ... ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ఈ రకమైన కార్యక్రమాలను నిర్వహించి వారినీ ప్రోత్సహించడం వల్ల భవిష్యత్తులో ఈ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశం ఉందని తెలియజేస్తూ. ఈ ప్రోత్సాహకాలే సామాజికంగానూ మరియు ఆర్థికంగానూ వెనుకబడిన వాల్మీకి బోయ సామాజిక వర్గాన్ని నాగరిక సమాజంగా తీర్చిదిద్ది,వారిని అభివ ృద్ధి పథంలో పయనించడానికి దోహదపడుతుంది కావున భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను వివిధ మండల స్థాయిలో కూడా నిర్వహించడానికి నిర్వాహకులు సమాయత్తం కావాలని వారు పేర్కొన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బోయ కావ్యకి మొదటి బహుమతిగా 10,000 వేల రూపాయలు, ఒక జ్ఞాపకను,రెండో బహుమతిగా సమాన మార్కులు తెచ్చుకున్న ఇరువురైన బోయ వరుణ్ సందీప్ కు మరియు కౌశిక్ కుమార్ లకు తలా 6000 వేల రూపాయలను, ఒక జ్ఞాపికను,మూడో బహుమతిగా బోయ కౌశిక్ నాయుడుకు 4000 వేల రూపాయలు, ఒక జ్ఞాపకను మధుబాబు నాయుడు, సత్యన్న, ఏ ఈ మల్లయ్య లు అందజేయడం జరిగింది. అనంతరం జిల్లాలోని వివిధ మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ మరియు త ృతీయ బహుమతులను ఆయా మండలాల వారిగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు నరసయ్య, ఆలూరు నాగరాజు,



రఘునాథ్, వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, తిమ్మారెడ్డి, నారాయణ, నాగరాజు, రమేష్, జ్ఞానేశ్వరమ్మ,సోమశేఖర్, మరియు వాల్మీకి వనభోజన సమితి నాయకులైన కొండయ్య, క ృష?మూర్తి,బిల్ నారాయణ, మునిస్వామి, మధుబాబు నాయుడు,హరినాథ్, యాపిలయ్య తదితరులు పాల్గొన్నారు



# ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షకు గంటన్నర ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కంట్రోల్ రూమ్ హెల్‌లైన్ నెంబర్లు : 912110053, 9121100515.**

కడప, చీఫ్ బ్యూరో మే 25 : పల్లె వెలుగు జిల్లాలో "మహానాడు" సభా కార్యక్రమాల నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశాన్ని ద ృష్టిలో ఉంచుకుని ఈ నెల 27న ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 7.30గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు జిల్లా కేంద్రం సమీపంలోని పబ్బాపురంలో "మహానాడు" కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ (కెఓఆర్ఎం) కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %డ% సైన్సెస్, కెఎస్ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మరియు కెఎల్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ కళాశాలల్లో ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షలు జరుగనున్నాయి. "మహానాడు" నిర్వహించే వేదికకు సమీపంలో ఈ పరీక్షా కేంద్రాలు ఉన్నందున ... ఈఏపిసెట్-2025 పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అయినప్పటికీ ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా పటిష్ట ఏర్పాట్లు చేసింది. అయితే పరీక్ష రాసే విద్యార్థులు ముందు జాగ్రత్తగా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సూచించారు. ఒకవేళ ఏదైనా ట్రాఫిక్ సమస్యలు ఎదురైతే.. జిల్లా పోలీసు యంత్రాంగం వారు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్‌లైన్ నెంబర్లు : 9121100531(కమాండ్ కంట్రోల్), 9121100515 (ఎస్డీపివో కడప) కు కాల్ చేసి వారి సహాయం పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఈ నాలుగు పరీక్షా కేంద్రాలలో ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్ష ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించనున్న ద ృష్ట్యా సంబంధిత పరీక్షా కేంద్రాలు కేటాయించబడిన విద్యార్థులు ఏవిధమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కోకుండా , ఒత్తిడికి గురికాకుండా ఈ నెల 27వ తేదీ



ఉదయం 7.30గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

# చెన్నై చేరుకున్న పవన్ కళ్యాణ్



చెన్నై చీఫ్ బ్యూరో మే 25 పల్లె వెలుగు 'వన్ నేషన్... వన్ ఎలక్షన్'పై సోమవారం ఉదయం నిర్వహించే సెమినార్ లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెన్నై చేరుకున్నారు. ఆదివారం రాత్రి ఢిల్లీ నుంచి చెన్నై చేరుకున్నారు. చెన్నై విమానాశ్రయంలో ఆయనకు తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సాదరంగా స్వాగతం పలికారు. తమిళనాడుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, పర్యావరణ ఉద్యమకారులు కె.ఎస్. రాధాకృష?న్, ఆ రాష్ట్ర బీజేపీ నాయకులు ఎం. చక్రవర్తి, అర్జున మూర్తి, అమర్ ప్రసాద్ రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ రాక సమాచారం తెలుసుకుని భారీ సంఖ్యలో జనసేన శ్రేణులు విమానాశ్రయానికి చేరుకుని, పార్టీ జెండాలు ప్రదర్శిస్తూ జేజేలతో స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ బస చేసిన హోటల్ దగ్గర బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్, పలువురు బీజేపీ నేతలు స్వాగతం పలికారు. ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొని అక్కడి నుంచి నేరుగా చెన్నైకి చేరుకున్నారు.



# 'అర్థాలు మారిపోయేలా పేర్లు మార్చొద్దు'



## పాక్( వీస్) మైసూర్ శ్రీ

కర్ణాటక మే 25 పల్లె వెలుగు ప్రతినిధి మైసూర్ పాక్ అనే పిలవండి- పాక్ అంటే చక్కెర లేదా బెల్లంతో చేసే పదార్థం- అర్థాలు మారిపోయేలా పేర్లు మార్చొద్దు - మైసూర్ పాక్ స ృష్టికర్త మునిమనవడు ఎస్. నటరాజ్ స్పందన.

అర్థాలు మారిపోయేలా పేర్లు మార్చొద్దు : ఎస్.నటరాజ్, కకాసుర మడప్ప మునిమనవడు మైసూర్ పాక్ అనే పేరే మనదేశంలో ఫేమస్ అని, దాన్ని అలాగే పిలవాలని కోరారు. పూర్వీకులు అందించిన ఆవిష్కరణకు ఇంకో పేరు పెట్టడం సరికాదని ఎస్.నటరాజ్ అభిప్రాయపడ్డారు. "కన్నడ భాషలో పాక అంటే చక్కెర లేదా బెల్లంతో చేసే పదార్థం అని అర్థం. తొలుత మైసూరులో తయారు చేసినందు వల్ల దానికి మైసూర్ పాక్ అనే పేరును పెట్టారు. దీనికి వేరే పేరు అక్కర్లేదు. అర్థాలు మారిపోయేలా పేర్లు మార్చొద్దు" అని ఆయన సూచించారు. కకాసుర మడప్ప విషయానికొస్తే, ఆయన మైసూరు వడయార్ రాజకుటుంబానికి వంటవాడిగా సేవలు అందించారు. మైసూరు మహారాజుల కోసం తొలుత ఆయన మైసూర్ పాక్ను తయారు చేసి అందించారు. పాక్ అనే పదం, ఆ దేశాన్ని గుర్తుచేసేలా ఉంది : అంజలీ జైన్ త్యోహార్ స్వీట్స్ యజమాని అంజలీ జైన్ మోరీ పాక్, ఆమ్ పాక్, గోండ్ పాక్ పేర్లను కూడా మార్చేశారు. వాటి పేర్లలోని పాక్ అనే పదం మార్చేశారు. వాటి పేర్లలోని పాక్ అనే పదం స్థానంలో శ్రీని చేర్చారు. దీంతో వాటి పేర్లు మోతీ శ్రీ, ఆమ్ శ్రీ, గోండ్ శ్రీగా మారిపోయాయి. స్వర? భాషం పాక్, చాందీ భాషమ్ పాక్లకు కూడా స్వర? శ్రీ, చాందీ శ్రీగా పేర్లను మార్చారు. ఈమేరకు మార్పులతో కూడిన కొత్త నేమ్ ప్లేట్లను త్యోహార్ స్వీట్స్లో ఏర్పాటు చేశారు. దేశభక్తి అనేది సరిహద్దుల్లో ఉంటే సరిపోదని అంజలీ జైన్ చెప్పుకొచ్చారు. దేశంపై ఉన్న ప్రేమతోనే స్వీట్ల పేర్లలోని పాక్ అనే పదాన్ని డిలీట్ చేశామన్నారు. "స్వీట్లలో ఉన్న పాక్ అనే పదానికి పాకిస్థాన్తో సంబంధం లేదు. అయినప్పటికీ ఆ పదాన్ని పలికితే పాక్ అనే శబ్దమే ధ్వనిస్తుంది. పాక్ అనే పదం, ఆ దేశాన్ని గుర్తుచేసేలా ఉండటంతో దాన్ని డిలీట్ చేశాం" అని అంజలీ జైన్ వివరించారు. శ్రీ అనే పదం శుభానికి సూచిక అని తెలిపారు.

# ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉచిత వడుగుల కార్యక్రమం




పల్లె వెలుగు మే 25:-(వ్యవసాయ విలేఖరి) ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీ ఆదివారం ఉచిత వడుగుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా మిల్లీ కౌన్సెల్, నంద్యాల జిల్లా అధ్యక్షులు జిఎం గౌస్ తెలిపారు. ఈ సందరరేగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల ది క్యాంపస్ స్కూల్ నందు జూన్ ఒకటో తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ముస్లిం మైనారిటీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆల్ ఇండియా మిల్లి కౌన్సిల్ జిల్లా ఉపాధ్యక్షులు ఉస్మాన్ భాషా మాట్లాడుతూ ఆల్ ఇండియా మిల్లి కౌన్సిల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ వేసవి సెలవుల సందరరేగా విద్యార్థులు, చిన్న పిల్లలు ఇంటి వద్దనే ఉంటారని, అటువంటి వారి కోసం ఉచిత వడుగుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంత మంది వచ్చినా వారికి ఉచితంగానే వడుగులు నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని ముస్లిం మైనారిటీ ప్రజలు ముఖ్యంగా పేద మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉచితంగా విద్యను అందించడం జరుగుతుందని, బెంగళూరుకు చెందిన ఫాల్కన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్ష రాసి అందులో మంచి మార్కులు సాధించిన వారికి ఉచితంగా విద్యను అందించడం జరుగుతుందన్నారు. అలాగే హాస్టల్ ఫీజులు కూడా నామమాత్రంగా ఉంటాయని ఆయన వివరించారు. ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డుతో కలిసి వక్‌బోర్డు నిర్వహించే కార్యక్రమాలను కూడా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు గౌస్ 94401750044, ఫయాజ్ 9848981891, ఉస్మాన్ బాషా 9032205502 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఆటో డ్రైవర్ నిజాయితీ.. రూ.10లక్షల బ్యాగ్ తిరిగి ఇచ్చేసిన మెహ్సిన్




జైపూర్ మే 25 పల్లె వెలుగు ప్రతినిధి మంచి తనం మంచు ల కరిగి పోతున్న ఈ రోజుల్లో... ఈ భూమి మీద ఇంకా మంచి వాళ్లు ఉన్నారాడానికి ఇది ఒక మంచి ఉదాహరణ జైపూర్లో బంగారు బ్యాగ్ను మరిచిపోయిన ప్రయాణికుడికి ఆటో డ్రైవర్ తిరిగి అప్పగించిన సంఘటన చక్కటి మానవత్వానికి నిదర్శనమైంది. ప్రమోద్ అగర్వాల్ భార్యతో కలిసి ప్రయాణిస్తున్న ఆటోలో రూ.20 లక్షల విలువైన బంగారం మరిచిపోయారు. తర్వాతి రైడ్ ప్రారంభించిన డ్రైవర్ మొహ్సిన్ అహ్మద్, బ్యాగ్ కనిపించి వెంటనే తిరిగి అప్పగించారు. ఇది చూసి ఆశ్చర్యపోయిన ప్రమోద్ దంపతులు ధన్యవాదాలు తెలిపారు. "మనుషుల్లో నమ్మకం ఇంకా బ్రతికే ఉంది" అని భార్య అన్నారు.

# టోల్ ప్లాజా స్థానికుల కి గుడ్ న్యూస్

మే 25 పల్లె వెలుగు ప్రతినిధి మీరు ఏదైనా టోల్ ప్లాజా కి 20 కిలోమీటర్ల పరిధిలో నివసిస్తే, మీరు నెలకు కేవలం ?340తో ప్రత్యేక టోల్ పాస్ పొందవచ్చు. ఈ పాస్ తో మీరు నెలలో ఎన్ని సార్లు అయినా ఆ టోల్ ప్లాజా ని ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా దాటవచ్చు. ఇది (యన్.ఎహ్.ఏ.) ఐ అందిస్తున్న ప్రత్యేక సౌకర్యం. టోల్ ప్లాజా నుండి మీ ఇంటి దూరం నిర్ధారించేందుకు, రెసిడెన్షియల్ ప్రూఫ్ (ఆధార్, రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు వంటివి) అవసరం అవుతుంది. ఈ మంత్లీ పాస్ ని టోల్ ప్లాజా వద్ద లేదా అధికారిక వెబ్సైట్ ద్వారా అప్లై చేయవచ్చు. ఇది మీకు మంచి సేవ్ చేసే ఆప్షన్ కావచ్చు, ముఖ్యంగా మీరు రోజూ ట్రావెల్ చేస్తే!




# లాటరీ టిక్కెట్లు అమ్మే పేద కేరళ మహిళ తన నిజాయితీ మరియు చిత్తశుద్ధితో అందర్నీ ఆకట్టుకుంది.

ఆలువకు మే 25 పల్లె వెలుగు ప్రతినిధి అలువాకు చెందిన శ్రీమతి స్మిజా మోహన్ లాటరీ టిక్కెట్లు అమ్మే వ్యాపారంలో ఉంది . ఆమె, అమ్ముడుపోని కొన్ని లాటరీ టిక్కెట్లు ఉన్నాయని, రెగ్యులర్ క్లయింట్లలో ఒకరిని కనీసం ఒక లాటరీ కొనమని కోరింది. చంద్రన్ అనే ఆ క్లయింట్, ఫోన్ ద్వారా అమ్ముడుపోని ఆమె టిక్కెట్లలో ఒకదాన్ని ఎంచుకున్న తర్వాత, దానిని క్రెడిట్ మీద కొనుగోలు చేశాడు - మరో మాటలో చెప్పాలంటే ఇది ఫోన్ ద్వారా జరిగిన మౌఖిక లావాదేవీ, మరియు అతను ఇంకా లాటరీ టికెట్ కు డబ్బు కూడా చెల్లించలేదు. కానీ స్మిజా తరువాత ఈ టికెట్ ఆరు కోట్ల రూపాయల బంపర్ బహుమతిని గెలుచుకుందని కనుగొంది, మరియు ఒక్క క్షణం కూడా వెనుకాడకుండా కొనుగోలుదారునికి ఫోన్ చేసి ఈ పరిణామం గురించి తెలియజేసింది మరియు అదే రోజు అతని ఇంటికి వెళ్లి అతను క్రెడిట్ మీద కొనుగోలు చేసిన బహుమతి గెలుచుకున్న టికెట్ను అందజేసింది. "నేను గెలిచిన టికెట్ను చంద్రన్ చెట్టన్కి అప్పగించాననే కథనం వెలువడిన తర్వాత, నా నిజాయితీని ప్రశంసిస్తూ నాకు కాల్లు వస్తున్నాయి. అయితే, ఈ వ్యాపారంలో నిజాయితీ ముఖ్యమని ప్రజలు అర్థం చేసుకోవడం లేదు. కష్టమర్లు టిక్కెట్లు కొనడానికి కష్టపడి సంపాదించిన డబ్బుతో మనం జీవిస్తున్నాము కాబట్టి మనం నిజాయితీగా ఉండాలి" అని ఆమె అన్నారు. ఆ స్త్రీ చాలా ధనవంతురాలు కాదు, లేదా డబ్బు అవసరం లేనిది కాదు. ఆమె పెద్ద కుమారుడు (13) బ్రెయిన్ ఇనెక్షన్ కు చికిత్స పొందుతున్నాడు. ఆమె చిన్న రెండేళ్ల కొడుకు క్యాన్సర్కు చికిత్స



పొందుతున్నాడు. స్మిజా నిజాయితీ ప్రజల హ ృదయాలను గెలుచుకుంది మరియు మానవత్వంపై విశ్వాసాన్ని పునరుద్ధరించింది.

# అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి కాకాణి అరెస్ట్...

**కేరళలో అదుపులోకి తీసుకున్న పోలీసులు**

ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ క్వార్ట్జ్ మైనింగ్ కేసుకు సంబంధించి రాష్ట్ర మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొంతకాలంగా అరెస్టు నుంచి తప్పించుకు తిరుగుతున్న ఆయనను ఆదివారం నాడు కేరళలో ఆంధ్రప్రదేశ్ పోలీసు బ ృందం అదుపులోకి తీసుకుంది. సోమవారం ఆయనను నెల్లూరుకు తరలించే అవకాశాలున్నాయి.

నెల్లూరు జిల్లాలో అక్రమంగా ఖనిజ సంపదను వెలికితీసి, అక్రమంగా రవాణా చేశారన్న ఆరోపణలపై గనులు, భూగర్ వనరుల శాఖ ఫిర్యాదు మేరకు ఈ ఏడాది ఫిబ్రవరిలో కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి నెల్లూరు రూరల్ డీఎస్పీ ఆయనకు నోటీసులు జారీ చేసినప్పటికీ, కాకాణి పోలీసుల ఎదుట హాజరు కాలేదు. ఈ కేసులో నాలుగో నిందితుడిగా ఉన్న ఆయన, ముందస్తు బెయిల్ కోసం మొదట హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ ఆయనకు ఎలాంటి ఉపశమనం లభించలేదు.

ఆయన దేశం విడిచి పారిపోకుండా నిరోధించడానికి గత నెలలో పోలీసులు కాకాణి గోవర్ధన్ రెడ్డిపై లుక్అవుట్ నోటీసు కూడా జారీ చేసి, విమానాశ్రయాలు, ఓడరేవులకు సమాచారం అందించారు. వైసీపీ పాలనలో నెల్లూరు జిల్లాలో కాకాణి అక్రమ క్వార్ట్జ్ మైనింగ్‌కు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలున్నాయి. తాటిపర్తి సమీపంలో మైకా మైనింగ్ లీజు గడువు ముగిసినప్పటికీ, పొదలకూరు మండలం తోడేరు గ్రామం వద్ద క్వార్ట్జ్ తవ్వకాలు అక్రమంగా కొనసాగాయని ఆరోపణలున్నాయి. 2019లోనే తెలుగుదేశం పార్టీ నేత, సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ భారీ అక్రమ మైనింగ్‌పై ఆందోళన వ్యక్తం చేశారు. గనులు, భూగర్ వనరుల శాఖ జరిపిన విచారణలో 61,313 మెట్రిక్ టన్నుల క్వార్ట్జ్‌ను అక్రమంగా వెలికితీసి రవాణా చేసినట్లు, దీని ద్వారా జరిమానాలతో సహా ప్రభుత్వానికి సుమారు రూ.7.56 కోట్ల మేర ఆదాయ నష్టం వాటిల్లినట్లు తేలింది. గత ఏడాది టీడీపీ నేత ృత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన విచారణలో, మైనింగ్‌లో ఉపయోగించే పేలుడు పదార్థాలను కాకాణి అక్రమంగా నిల్వ చేశారని,

అక్రమ మైనింగ్‌ను ప్రశ్నించిన గిరిజనులను ఆయన బెదిరించారని కూడా ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com